


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 1 అక్టోబర్ 2025 పేజీలు 13


## 450 మంది మహిళలకు
# కుట్టు మిషన్ల పంపిణీ

● కాంగ్రెస్ పాలనలోనే ప్రజల సంక్షేమం ● మంత్రి పొన్నం ప్రభాకర్ ● సెక్యూలర్ పదానికి ●ప్రజా పాలన ఒక్క ఉదాహరణ ● మంత్రి వివేక్ వెకంట్ స్వామి ●జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2500 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నాం – మంత్రి లక్ష్మన్ కుమార్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత 10 యేండ్ల బీఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడి తెలంగాణ ప్రజలు కట్టబెట్టిన అధికారానికి తగు న్యాయం చేయాలన్న సంకల్పముతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్‌లో గల మల్టీ లెవల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, గడ్డం వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లడుతూ తెలంగాణ మహిళలు ఎక్కువ శాతం కుట్టు పనితో

మిగతా 2లో

## హైదరాబాద్ నగర నూతన
# పోలీస్ కమిషనర్‌గా వి.సి. సజ్జనార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా వి.సి. సజ్జనర్ మంగళవారం సర్వమత ప్రార్ధనలమధ్య బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)లోగల నగర పోలీస్ కమీషనరేట్‌లోని తన ఛాంబర్‌లో నూతన నగర పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ నగరంలో పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌కు ప్రత్యేకంగా ప్రాధాన్యంను ఇస్తున్నట్లు,నగర ప్రజల భద్రతకు ఈ నూతన విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పలువురు నగర పోలీసు ఉన్నతాధికారులు,కిందిస్థాయి పోలీసు అధికారులు ప్రత్యేకంగా నూతన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌ను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,శుభకాంక్షలు తెలియజేశారు.

## బాపూఘాట్‌లో గాంధీ జయంతి వేడుకల
# ఏర్పాట్లను శరవేగంగా చేపట్టండి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బాపూఘాట్‌లో గాంధీ జయంతి వేడకల ఏర్పాట్ల పనులను శరవేగంగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌ను సందర్శించి, బాపూఘాట్ పరిసరాల్లో చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం ఆమె మ్యూజియంను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జ. ముకుందరెడ్డితోకల్సి ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాఖలవారిగా కేటాయించిన పనులను నిర్దేశించి సమయానికి పూర్తి చేసి,సిద్ధం చేయాలని, అందుకు అధికారులందరు సమన్వయంతో కల్సి పనిచేయాలని ఆమె సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బాపూఘాట్‌ను సందర్శించి,

మిగతా 2లో

# జీహెచ్ఎంసి పురోగతిలో మీ సేవలు మరువలేనివి

● కమిషనర్ ఆర్ వి కర్ణన్ ● పదవి విరమణ పొందిన 19 మంది జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.మంగళవారం సాయంత్రం జిహెచ్ ఎంసి హెడ్ ఆఫీస్ లో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 19 మంది అధికారులు, ఉద్యోగులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ శాలువా , పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ

మిగతా 2లో

# కార్మికుల శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా

## ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్మికులు తమ ఆయుధాలు, పనిముట్లు ఆలయానికి తీసుకువెళ్లి పూజించడం ద్వారా విఘ్నాలు, ప్రమాదాలు తొలగిపోయేందుకు ఆస్కారం ఉంటుందని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి అన్నారు. అందుకే విజయదశమి రోజున అనేకమంది కార్మికులు ఆయుధాలను, పనిముట్లను పూజిస్తారని, కార్మికుల శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరాగా చెప్పారు. దసరా పర్వదినం సందర్భంగా హెచ్ఎండబ్ల్యూఎస్ %ఆ% ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ నగరంలోని జలమండలి వివిధ సెక్షన్లలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు మొగుళ్ళ రాజిరెడ్డి తోపాటు టిజెఈయు ప్రెసిడెంట్ సి.సతీష్ కుమార్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొని జలమండలి ఉద్యోగులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభ్యున్నతి, ఆరోగ్యం, సంతోషకరమైన జీవనం కోసం అమ్మవారిని ప్రార్థించారు. జలమండలి ఉద్యోగులతో కలిసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందడం గర్వకారణం అని, భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యతతో తమ సమస్యల పరిష్కారానికి ఆనందంగా ముందుకు సాగుదామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో జేఏసీ నేతలు ఆలీ, శ్రవణ్ కుమార్, ఎండీ జాంగిర్, రాఘవేంద్ర రాజ్, బి.దేవేందర్, ఈ.చంద్రశేఖర్, ఎం.రాజా, లక్ష్మణ్ యాదవ్, హాసిం, నరసింహారెడ్డి, బి.రాంచేందర్, గౌస్ పాషా, మొగులయ్య, అనిల్, రఘు తదితరులు పాల్గొన్నారు..

## బయో మెట్రిక్ హాజరు విధానంను ఉద్యోగులందరు తప్పకుండా పాటించాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయ ఉద్యోగులందరు బయో మెట్రిక్ హాజరు విధానాన్ని తప్పకుండా పాటించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. మంగళవారం స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్‌లోని రెండవ అంతస్థులోని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి,కదిరవన్ పలానితోకల్సి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బయో మెట్రిక్ హాజరు విధానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ బయో మెట్రిక్ హాజరుద్వారా సిబ్బంది సమయ పాలనను పాటించాలని,విధులకు ఆలస్యంగావస్తే హాజరులో వ్యత్యాసాలు వస్తాయని,ప్రతి ఉద్యోగులు సమయానికి కార్యాలయానికి హాజరు కావాలన్నారు. లేని యెడల బయో మెట్రిక్ మిషన్‌లో గైర్హాజారుగా నమోదు వుతుందని, ఈవిధానాన్ని ఉన్నతాధికారులు ఏప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,జిల్లా సర్వే అధికారి వి. శ్రీరామ్,జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ మహేందర్‌రెడ్డి,,సూపరింటెండెంట్ ఎం. వెంకటేష్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాపూఘాట్‌లో గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లను శరవేగంగా చేపట్టండి



**మొదటి పేజి తరువాయి :**పనుల ఏర్పాట్లపై అధికారులకు తగిన దిశా నిర్దేశం చేశారు. వచ్చే నెల అక్టోబరు,రెండవ తేదిన బాపూఘాట్‌కు రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి ,రాష్ట్ర మంత్రులు,వివిధ శాఖల ఉన్నతాధికారులుకల్సి మ్యూజియం సందర్శిస్తారని,అందుకుగాను ఏర్పాట్లలో ఏమాత్రం సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి పురోగతిలో మీ సేవలు మరువలేనివి




**మొదటి పేజి తరువాయి :**ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి ముస్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు. జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ ,పిఆర్ఓ మామిండ్ల దశరథం, ఏఎంసి శారద లు పాల్గొన్నారు.డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాత్విక్ నాయక్ కు సత్కారం జీహెచ్ఎంసీ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాత్విక్ నాయక్ కు జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ , పిఆర్ఓ మామిండ్ల దశరథం, జీహెచ్ఎంసీ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. సాత్విక్ నాయక్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం అని అదనపు కమిషనర్ తెలిపారు.

## హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నగర పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా వి.సి. మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీస్ అధికారుల సంఘం ,సిటీ పోలీస్ కో–ఆపరేటివ్ సోసైటీ సభ్యులు ప్రత్యేకంగా నూతన పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌ను మర్యాదపూర్వకంగాకల్సి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. నూతన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపిన వారిలో సంఘం అధ్యక్షులు,సోసైటి కార్యదర్శి నల్ల శంకర్‌రెడ్డి,సభ్యులు జి.ఎం.ఎస్. విక్టర్,ఆసిఫ్‌ఖాన్,నవీన్‌కుమార్,శాంతి,వినీత్ తదితరులు ఉన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మాదాపూర్,మేజర్ న్యూస్ : దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో అమ్మవారి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 450 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ




**మొదటి పేజి తరువాయి :**తమ ఇంటిలోనే ఉపాధి పొందుతారన్న మంచి ఆలోచనతో కాంగ్రేస్ ప్రభుత్వం ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. హైదరాబాదే అని కాకుండా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో కుట్ట మిషన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతందని తెలిపారు. మేము చేసిన పోరాటంతో ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని గొప్పలు చేప్పుకుంటున్న కేసీఆర్ కంట్రాక్టులు మాత్రం ఆంధ్రా వారికి కట్టబెట్టడం తెలంగాణ ప్రజలకు చేసిన మోసం కాదా అని ప్రశ్నించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి , మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపానపోలేదు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాలలో 140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనులు సైతం ప్రారంభించిన విషయం నియోజకవర్గం ప్రజలు గ్రహించాలని సూచించారు. ముస్లీం కుటుంబాలు ఖబ్రిస్థాన్ స్థలం కోసం ఇక్కడి శాసనసభ్యులుగా ఉన్న దివంగత నేత మాగంటి గోపీపాథ్ అలాగే సంబంధిత శాఖ అధికారుల చుట్టు తిరిగి విసిగి పోయారు. వారి న్యాయమైన డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడం జరిగింది. ఏ వివాదాలకు తావు లేకండా చూసి ముస్లీం గ్రేవ్ యార్డ్‌కు స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకోండి అంటు ఆయన ఆదేశాలు ఇచ్చారు. సాధ్యమైనంత త్వరలో గ్రేవ్ యార్డ్ సమస్యకు పరిష్కారాం అభిస్తుందని వివేక్ వెంకటస్వామి ముస్లీం మత పెద్దలకు హామీ ఇచ్చారు. కేటీఆర్ ఏదో కార్డు చూపిస్తున్నారు మీ వద్దకు వస్తున్న బీఆర్ఎస్ నేతలను గత 10 యేండ్ల పాలనలో ఆ నాడు కేసీఆర్ ఇచ్చిన నిరుద్యోగ భృతి, ప్రతీ ఇంటికి చంతమడక స్కీం అలాగే నిరుపేదలకు డబుల్ బెడ్ రూం హామీ ఏమైందని అడగండి అంటు కేసీఆర్ బాకీ కార్డును మంత్రులు ప్రవేశపెట్టారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు కాంగ్రేస్ ప్రభుత్వం ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతుంది. బయటికి వెళ్ళకుండ తమ ఇంటిలోనే నెలకు 20 వెయిల వరకు సంపాదించుకునే అవకాశం కల్పించడంతో మహిళల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు కుటుంబ పోషనలో ముఖ్యభూమిక పోషిస్తుందని తెలిపారు. ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అలాగే క్రిస్టియన్ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వార జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2500 మిషన్లు అందజేయడానికి కార్యచరణ రూపొందించాము. ఇందులో భాగంగా నేడు రహ్మత్‌నగర్ డివిజన్‌లో 450 కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగ ప్రారంభించడం జరిగిందని తెలుపుతూ అర్హులైన వారికి 50 వెయిల లోన్‌తో పటు పేద విద్యార్థులకు ల్యాప్‌టాపులు పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంపి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇంత తక్కువ కాలంలో ఇన్ని అభివృద్ధి పనులు జరిగిన చరిత్రను జూబ్లీహిల్స్‌లో ఎప్పుడైనా చుశామా ఒక్క సారి ఆలోచన చేయాలని ప్రజలకు సూచిస్తు కులమతాలకతీతంగ అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షమ పథకాల ఫలాలు అందాలని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రేస్ జెండా ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ మిర్జా రహమ్మత్ బేగ్, మాజీ ఎంపి, టీపీసీసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ ఛైర్మెన్లు మాల్ రెడ్డి రాంరెడ్డి, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, యం.ఏ. ఫహీం, ఆబేదుల్లా కోత్వాల్, దీపక్ జాన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట అధ్యక్షులు వెంకటస్వామి, రెవెన్యూ శాఖ అధికారులు వెంకటేషా చారి, సాయిరాం, ప్రేంకుమార్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, అజారుద్దీన్, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భావాని శంకర్ , కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రాంప్టన్ 2035 నాటికి ఉద్గారాలు 50 శాతం తగ్గింపు లక్ష్యం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన వినియోగదారు ఎలక్ట్రికల్ బ్రాండ్‌లలో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తన భవిష్యత్ దృష్టిగల సుస్థిరత కార్యాచరణ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించింది. ఫ్యాక్టరీల నుంచి సరఫరా గొలుసు, ఉత్పత్తి వినియోగం వరకు మొత్తం విలువ గొలుసును ఏకీకృతం చేస్తూ, పర్యావరణ అనుకూల వ్యాపారానికి దారితీసే స్పష్టమైన ప్రణాళికను రూపొందించింది. 2022 బేస్‌లైన్‌తో పోలిస్తే 2035 నాటికి గ్రీన్‌హౌస్ గ్యాస్ స్కోప్ 1 %డ% 2 ఉద్గారాలను 50 శాతం తగ్గించడం, సీలింగ్ ఫ్యాన్‌ల ఉద్గార తీవ్రతను 60 శాతం తగ్గించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించింది. ఇప్పటికే గ్లోబల్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ ర్యాంకింగ్స్‌లో హౌస్‌హోల్డ్ డ్యూరబుల్స్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో నిలిచి, గ్లోబల్ సస్టైనబిలిటీ ఇయర్‌బుక్ 2025లో చోటు సంపాదించడం ద్వారా క్రాంప్టన్ తన కృషికి అంతర్జాతీయ గుర్తింపు పొందింది. సుస్థిరత లక్ష్యాల దిశగా, క్రాంప్టన్ ఏడు ప్రధాన ఉత్పత్తి వర్గాలకు కార్బన్ ఉనికి అంచనాలను పూర్తి చేసింది. "డిజైన్ ఫర్ సస్టైనబిలిటీ" కార్యక్రమం ద్వారా భవిష్యత్ ఉత్పత్తి ఆవిష్కరణలన్నీ పర్యావరణ అనుకూలతతోనే ఉండేలా చర్యలు చేపడుతోంది. ఈ సంవత్సరం హై-స్పీడ్ 48 సీలింగ్ ఫ్యాన్‌కు లభించిన గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ కంపెనీ పురోగతిని రుజువు చేసింది. అదేవిధంగా సోలార్ పంప్‌లు, సోలార్ లైటింగ్, సోలార్ రూఫ్‌టాప్ వ్యాపారాల విస్తరణపై దృష్టి పెట్టింది. అత్యధిక ఉద్గారాలు ఉన్న తయారీ కేంద్రాలతో ప్రారంభించి, క్రమంగా అన్ని యూనిట్లలో సౌరశక్తి వినియోగాన్ని పెంచనుంది. డాష్‌బోర్డ్ ద్వారా ఉద్గారాలు, నీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణలో నిజసమయ పారదర్శకతను నిర్ధారించింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ, "మా ఉత్పత్తులు పర్యావరణాన్ని ప్రభావితం చేస్తాయి, అలాగే పర్యావరణం మా ఉత్పత్తులను ప్రభావితం చేస్తుంది. మారుతున్న వినియోగదారుల అవసరాలకు సరిపోయే సుస్థిర ఉత్పత్తులను అందించడమే కాకుండా, రేపటి ప్రమాణాలను నిర్వచించే దిశగా మేం కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. భారత వినియోగదారుల అభిరుచులు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఆవిష్కరణ, పనితీరు, పర్యావరణ బాధ్యత కలిసిన నూతన ప్రమాణాన్ని క్రాంప్టన్ ప్రతిష్టించబోతోంది. వినియోగదారులకు సరసమైన ధరల్లో సుస్థిర ఉత్పత్తులను అందించడం ద్వారా, దేశం కోసం ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించడమే తన లక్ష్యమని స్పష్టం చేసింది.

# దక్షిణాది ఆధిపత్యంతో భారతీయ సినిమా కొత్త సమతుల్యత సాధించిందని ఐఎండిబి నివేదిక

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ సినిమా ఇక ఒకే పరిశ్రమలా పరిణామం చెందిందని ఐఎండిబి తాజా నివేదిక స్పష్టం చేసింది. భారతీయ సినిమా (2000, 2025) పేరుతో విడుదలైన ఈ నివేదికలో గత 25 ఏళ్లలో భారతీయ సినిమాలు సాధించిన మార్పులు, విజయాలు, ప్రేక్షకుల అభిరుచుల దిశా మార్పులు, దక్షిణాది పరిశ్రమల ఎదుగుదల వంటి అంశాలను విపులంగా వివరించింది. 250 మిలియన్లకుపైగా నెలవారీ వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా, 9.1 మిలియన్లకు పైగా యూజర్ రేటింగ్‌లతో రూపొందించిన ఈ విశ్లేషణలో భారతీయ సినిమా కొత్త సమతుల్యతను సృష్టించిందని తేల్చింది.




2015లో బాహుబలి: ది బిగినింగ్ సాధించిన విశేష విజయంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ చిత్రాలు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. 2015, 2024 మధ్య ఐఎండిబి టాప్ 50 జాబితాలో 19 దక్షిణాది సినిమాలు చోటు చేసుకోవడం, వాటిలో తెలుగు సినిమాలే తొమ్మిది దక్కించుకోవడం ఒక పెద్ద మలుపుగా నిలిచింది. 2005, 2014 మధ్య కేవలం ఐదు దక్షిణాది సినిమాలు మాత్రమే ఎంపిక కావడం ఈ మార్పు వేగాన్ని స్పష్టం చేసింది. 2020, 2024 కాలంలో టాప్ 5లో నిలిచిన సినిమాల్లో పుష్ప: ది రైజ్ (తెలుగు), ఆర్‌ఆర్‌ఆర్ (తెలుగు), సూరరై పోట్రు (తమిళం), జైభీమ్ (తమిళం), కేజిఎఫ్ చాప్టర్ 2 (కన్నడ), కాంతారా (కన్నడ), విక్రమ్ (తమిళం) ప్రధానంగా నిలిచాయి. 2022 నాటికి టాప్ 5 భారతీయ చిత్రాల్లో నాలుగు హిందీయేతర భాషల్లో ఉండటం గణనీయమైంది. భాష ఇకపై అడ్డంకి కాకుండా ఒక ప్రత్యేక శైలిగా మారిందని నివేదిక తెలిపింది. తెలుగు, కన్నడ చిత్రాలు భారీ దృశ్య వైభవం, హీరోయిజం, వాణిజ్య ధోరణులకు ప్రతీకగా మారగా, మలయాళ సినిమాలు వాస్తవికతను ప్రతిబిం బించాయి. తమిళ సినిమాలు వాణిజ్య శైలిని సైద్ధాంతిక ఇతివృత్తాలతో కలిపి బహుముఖ ప్రజ్ఞ చూపగా, హిందీ సినిమాలు విభిన్న కథనాలతో వినూత్నతను అందించాయి. ప్రేక్షకులు ఇప్పుడు సినిమా భాషను కాదు, ఆ భాషా పరిశ్రమ అందించే ప్రత్యేకతను ముందుగానే ఊహించి సినిమాను ఎంచుకుంటున్నారని ఐఎండిబి విశ్లేషణ తేల్చింది. మొత్తం మీద, భారతీయ సినిమా ఒకే కుటుంబంలా మారి, దక్షిణాది సినిమాల ప్రభావం, కథన వైవిధ్యం, భాషల కలయికతో కొత్త సినిమాటిక్ సమతుల్యతను ఏర్పరచిందని నివేదిక తేల్చింది.

# బాలానగర్ 'ఫ్రెండ్లీ పోలీసింగ్' లో మరో అడుగు - వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేత



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో బాలానగర్ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్లో మరో ముందడుగు వేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగుల కోసం సరికొత్త సౌలభ్యాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా, 65 ఏళ్ల వృద్ధురాలు సరికొండ భ్రమరాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు, ఈరోజు ఉదయం ఆమె ఇంటికి వెళ్లారు. స్వయంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు వృద్ధురాలికి ఎఫ్ఐఆర్ కాపీని అందజేసి, అందులోని వివరాలను ఆమెకు చదివి వినిపించారు. ఈ వినూత్న కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుల్ నావనీత, కానిస్టేబుల్ నర్సింహా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ... పోలీసులంటే ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి, వారి ప్రతికూల భావనను మార్చడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై వృద్ధులు, దివ్యాంగులు ఎఫ్ఐఆర్ కాపీల కోసం స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోలీసులే వారి ఇంటికి వెళ్లి అందజేస్తారని వెల్లడించారు. సున్నితమైన కేసుల్లో సివిల్ డ్రెస్సుల్లో వచ్చి ఎఫ్ఐఆర్ ఇస్తారని, అలాగే ప్రతి ఫిర్యాదుదారునికి వాట్సాప్ ద్వారా కూడా ఎఫ్ఐఆర్ పంపుతున్నట్లు వివరించారు.పోలీసుల సేవపై వృద్ధురాలు భ్రమరాంబ హర్షం వ్యక్తం చేస్తూ, సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ వినోద్, మహిళా కానిస్టేబుళ్లకు, అలాగే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎయిర్‌టెల్‌బిజినెస్ స్విఫ్ట్ నావిగేషన్‌తో తొలి నెక్స్ట్-జెన్ స్పేషియల్ ప్రిసిషన్ సొల్యూషన్ భాగస్వామ్యం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఎయిర్టెల్ బిజినెస్, ఖచ్చితమైన లోకేషన్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ స్విఫ్ట్ నావిగేషన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది? ఈ భాగస్వామ్యంతో, భారతదేశపు తొలి ఎఐ/ఎంఎల్ ఆధారిత, క్లౌడ్-ఆధారిత లోకేషన్ సర్వీస్ %-% ఎయిర్టెల్-స్కైలార్క్ా ప్రీసైజ్ పొజిషనింగ్ సర్వీస్ ప్రారంభించబడుతోంది? ఈ సేవ సాధారణ జీఎన్ఎస్ఎస్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ తో పోలిస్తే ఖచ్చితత్వాన్ని 100 రెట్లు మెరుగుపరుస్తుంది. అనేక రంగాలు ఈ ఖచ్చితమైన సేవ వలన లాభపడతాయి. టోల్ కలెక్షన్, అత్యవసర సేవలు, డిజిటల్ మ్యాపింగ్, నిర్మాణ పనులు, విద్యుత్-నీటి సరఫరా, వాహనాల నిర్వహణ మరియు స్వయంచాలక వాహనాలు? ఈ సేవ భారతదేశంలోని పట్టణాలు మరియు గ్రామాల్లో కొత్త మార్పులు, మెరుగైన కార్యకలాపాలు, వేగవంతమైన సేవలందింపునకు దోహదం చేస్తుంది. శరత్ సిన్హా, డైరెక్టర్ మరి యు సీఈఓ %-% ఎయిర్టెల్ బిజినెస్, ఇలా అన్నారు: మనలాంటి దేశంలో, ఇక్కడ ప్రతి గల్లీ%-%మొహల్లా ఒక జాలంలా విస్తరించి ఉంటుంది, అక్కడ ప్రతి సెంటీమీటర్ స్థాయి ఖచ్చితత్వంతో లోకేషన్ లేదా చిరునామాను గుర్తించడం ఎంతో పెద్ద తేడాను కలిగిస్తుంది, ముఖ్యంగా ఫస్ట్ రెస్పాండర్స్ (అత్యవసర సేవలు) వంటి కీలక సేవల కోసం? స్విఫ్ట్ నావిగేషన్‌తో భాగస్వామ్యం చేయడం మాకు గర్వకారణం, ఎందుకంటే మనం భారతదేశపు తొలి క్లౌడ్-ఆధారిత, ఎఐ/ఎమ్ఎల్ ఆధారిత జీఎన్ఎస్ఎస్ కరెక్షన్స్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్నాము, ఇది సెంటీమీటర్-లెవల్ ఖచ్చితత్వంను అందిస్తుంది? ఈ విప్లవాత్మక సాంకేతికత కేవలం అత్యవసర సేవలను మార్చడమే కాకుండా, పారిశ్రామిక వినియోగాల కోసం కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తుంది? అదేవిధంగా స్వయంచాలక వాహ నాలు మరియు శాటిలైట్-ఆధారిత టోల్ కలెక్షన్ వంటి కొత్త పరిష్కారాలను వేగవంతం చేస్తుంది.

# యూసుఫ్ గూడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ మహిళ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు యూసుఫ్ గూడా లోని ప్రైవేట్ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టి నందిని మాట్లాడుతూ స్త్రీ ని అందరు ఆధిపరాశక్తి గౌరవిస్తారు మహిళలు సోమవారం రోజు బతుకమ్మ,ను ఘనంగా జరుపుకోవాలని మహిళలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE Addl. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR**
O.S.NO. 775 OF 2025
Between;
Gandamala Devaki & 2 others ...Plaintiffs
AND
The Abdullapurmet Tahasildar & Others ...Defendants
To
All concerned ...Defendants
NOTICE
Please take notice that the above named plaintiffs filed suit for declaration to declare that the plaintiffs are the sole legal hefts of the deceased LATE G.Vikram, S/o. G.Ramulu, he died on 05-09-2016 In respect of the open Plot i.e. All that piece and parcel of open land bearing plot No. 42 NORTH PART admeasuring 80 Sq.Yards or equivalent to 66.88 Sq.Mtrs, (Out of 250 Sq.Yards) in Sy.Nos 168,169,170,171 and 173 Situated at KOHEDA Village, & Gram Panchayath, Hayathnagar Revenue Mandal, (Presently Abdullapurmet Mandal), Ranga Reddy District, SRO Pedda Amberpet, bounded as follows: North: Plot No.37, South : Plot No.42, South Part, East : Plot No.41 West : 25 ft.Wide Road
Here in after called the suit scheduled property, The above suit Is posted to 10-10-2025 for appearance. Any persons intend to oppose the claim of the plaintiffs are here by summoned to appear either in person or through an advocate with your defense. If any at 10:30 a.m. on the above said date before the Hon'ble court, failing which the suit will be heard & decided exparte.
(By order of the Hon'ble court)
sd/- **A. Ram Mohan,** Advocate
Vanasthalipuram Hyderabad -70.
Cell NO. 9849853426

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL, MALKAJGIRI AT : MALKAJGIRI
Sop No. 34 of 202
Between:
JANNU ASHIRWADAM and another ...PlaintiffS
AND
1) The Branch Manager Bank of Baroda, Khairatabad, Hyd
2) All Concerned ...Defendants
To,
All Concerned,
NOTICE to PUBLIC
Please take notice that the above named of Plaintiffs have filed the above Sop to declare them as legal heirs and successors to the deceased Kumar' Jannu Sunitha D/o Jannu Ashirwadam R/o of west kakatiya Nagar, Naredmet, Medchal cum Maikajgiri to deposited an amount of Rs.38,179/- in the form of fixed deposit in the above bank and it is due to mature on December, 2025.
The Plaintiffs are the father and brother of the deceased kumara Sunitha filed the above petition for succession certificate to claim the amount from the bank of Rs.38179/- with interest and the case was posted 31st October, 2025.
If any person or persons have any objection may appear before the above Hon'ble Court on 31.10.2025 either in person or to their counsel to attend to the above court at about 10.30 am with necessary proof of evidence along with documents for the claim, if failing which is matter will be decided as for law.
Place: Malkajgiri,
Date : 30.09.2025
By the order of the Hon'ble Court
B. VENKATA SWAMY, ADVOCATE
Malkajgiri Court,
Cell No. 9912315449

**IN THE COURT OF THE HON'BLE XX Addl. JUNIOR CIVIL JUDGE, AT: HYDERABAD.**
O.S. No. 4102 of 2025
Between:
Smt. Beena Gupta& ORS .... Plaintiffs
And
The Tahsildar/ Mandal Revenue Officer Nampally
And All concerned .... Defendants
To,
All Concern
Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late Sandeep Gupta @ Sandeep Kumar Guptain O.S.No. 4102 of 2025 and the same is posted to 24-10-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte
(BY ORDER OF THE COURT)
M/s **VISHAL KEDIA**
(Advocates and Associates)
Office at H.No.3-4-174,
Barkatpura Hyderabad- 27 T.S.
Cell No: 8886744488, 9391066568

**IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT:AT:HYDERABAD**
O.P .No .1008 of 2025
Between:
Bandari Bhagya Lakshmi and another .....Petitioners
and
Thadi Bhaskar and others ...Respondents
To,
Venkateswarulu. D S/o D. Chinnadasulu, R/o:H.No.2-49,Mala Vemugodu (Village), Gonegandla (Mandal), Kurnool, Dist. AP Pin-518463
Please take notice that the above OP is filed for Claiming Compensation. against the Respondents1to 3 and the case stands posted to 16-10-2025, at 10-30 am for your appearance. If any person or through your counsel on the said date, if not appear the OP will be heard and determined in your absence.
[ By order of the Court ]
**G. BRAHMANAD REDDY**
Advocates for Petitioners
H.No. 9-1-43/53/17/C,
Prashanth Nagar, Langer House, Hyderabad.
Cell: 7981253288 .

సూర్య
www.suryaa.com
బుధవారం
1 అక్టోబర్ 2025

# పండుగ విశిష్టతను తెలియజేయడానికే ఘనంగా బతుకమ్మ సంబరాలు

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పండుగ విశిష్టతను తెలియజేయడానికే బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల లో నిర్వహించిన 'సద్దుల బతుకమ్మ' సంబ రాలలో ఆమె పాల్గొని మహిళలకు బతు కమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపా రు. ఎంజే కాలనీ, పీబీకాలనీ, లక్ష్మీనగర్, మోడల్ సుధా నగర్, పిల్లి నర్సింగ్ రావు కాలనీలలో బతుకమ్మ ఉత్సవం సాంప్రదాయ బద్ధంగా జరిగింది. డీజే శబ్దాలకు బదులు, 'గౌరమ్మా గౌరమ్మా' వంటి సాంప్రదాయ గీతా లతో, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు, బాలికలు చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ గౌరమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మౌలాలి డివిజన్ కార్పొరే టర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తన ఇంటి నుంచి తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో హాజరై, గౌరమ్మకు పూజ నిర్వహించి, స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో సరదాగా గడిపా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అన్నారు. తరతరాలుగా మహిళలు ఆనం దంగా జరుపుకునే ఇలాంటి సాంప్రదాయ పండుగలను, వీటి ప్రాముఖ్యతను భావి తరాల వారికి తెలియజేయడానికే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు వాడ వాడలా మహిళలు ఘనంగా జరుపుకుంటు న్నారని ఆమె చెప్పారు. కాలనీ మహిళలు అందరూ కలిసి మెలిసి బతుకమ్మ పండుగ ను జరుపుకోవడం పట్ల ఎనలేని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మియాపూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.సోమవారం రాత్రి మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్ ,ఎఫ్ సి ఐ , టి ఎన్ నగర్ కాలనీలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగ అన్నారు . మహిళలు, యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు, నూతన వస్త్రాలతో సాంప్రదాయబద్ధంగా తయారై తెలంగాణ ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలు, బంతి పూలతో సద్దుల బతుకమ్మను తయారు చేసి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. తరతరాలుగా ఆడపడుచులు బతుకమ్మ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఆనందంగా ఆడుకునే పండుగ. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, డివిజన్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖాజా, ఎఫ్సీఐ, టి ఎన్ నగర్ కాలనీ వాసులు చంద్రకళ, లక్ష్మీ, భవాని, శిరీష, లావణ్య, రేఖ, పద్మ, ఉమా కిషన్ శారద, చంద్రమౌళి, ఉదయ్, మహేందర్, సుభాష్, కిషోర్, ప్రగతి ఎనక్లేవ్ కాలనీ అధ్యక్షుడు రాంప్రభు, కాలనీ వాసులు, హేమ చౌదరి, రాజేంద్ర ప్రసాద్, చిరంజీవి, మోహన్, సుమన్, రాజు, శంషుద్దీన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి 35 కిలోల వెండి బహుకరణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయంలోని శ్రీ గోదా దేవి అమ్మవారి ఆలయము యొక్క ద్వారములకు వెండి తొడుగులు చేయించుటకు సుమారు35 కిలోల వెండిని రాధాకృష్ణ, ఝూన్సీ లక్ష్మి దంపతులు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో దేవస్థానం కార్యనిర్వాణాధికారికి బహుకరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ చైర్మన్ నాయినేని శ్రీనివాసరావు, (తులసి) గొట్టిముక్కుల పెద్ద భాస్కర రావు, నరహరిశెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో దుర్గామాత మండపం వద్ద దాండియా వేడుకలు వైభవంగా





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్సుఖ్‌నగర్ పి అండ్ టీ కాలనీ శారదా నగర్‌లోని శ్రీ వినాయక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దుర్గామాత మండపం వద్ద దాండియా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి, ఆనందం, సాంస్కృతిక కళల సమ్మేళనంగా ఈ కార్యక్రమం అలరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్ధం ప్రేమ మహేశ్వర్ రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు ఉత్సాహంగా ఆడిన దాండియా నృత్యాన్ని వీక్షించి వారిని ఉత్సాహపరిచారు. ఆయన మాట్లాడుతూ నవరాత్రులు స్త్రీ శక్తిని ప్రతిబింబించే పవిత్రమైన వేడుకలని, సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందించేలా ఇలాంటి వేడుకలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దాండియా వేడుకల్లో పాల్గొన్న మహిళలు రంగురంగుల దుస్తులు ధరించి సంగీతం తాళానికి తగినట్లు నృత్యం చేస్తూ వాతావరణాన్ని ఉత్సవమయంగా మార్చారు. ప్రాంతీయ యువతులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను సందడిగా జరుపుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి నిర్వాహకులు సంతోష్, గవాస్కర్, చిన్నతో పాటు యూత్ అసోసియేషన్ సభ్యులు కృషి చేశారు. దుర్గామాత మండపం సమీపం మొత్తం విద్యుద్దీపాలతో అలంకరించబడగా, భక్తి గీతాలతో గాలిలో ఆధ్యాత్మికత వ్యాపించింది. స్థానిక ప్రజలు ఈ వేడుకలను పెద్ద ఎత్తున ప్రశంసిస్తూ యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు.

### దసరా పండుగ కానుకగా...

# నిరుపేద మహిళకు చీర పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యం లో మంగళవారం ఓ నిరుపేద మహిళకు దసరా పండగ సందర్భంగా నూతన దుస్తు లను పంపిణీ చేశారు. డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు చిన్న కుమారుడు రోహిత్ బాబు మౌలాలి బ్రిడ్జి సమీపంలో ఉన్న ఓ నిరుపేద (చెవిటి, మూగ ) మహిళను గుర్తిం చి కొత్త చీరను అందజేసి ఆమెకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదలకు సేవ చేయ డంలో తమకు ఎంతో సంతృప్తి లభిస్తుంద న్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఆధ్వ ర్యంలో పేదలకు ఉపయోగకరమైన అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. పేదలు కూడా పండుగను సంతో షంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ చిన్ని సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలి పారు. బతుకమ్మ, దసరా పండగ సందర్భం గా నిరు పేదలను గుర్తించి తమ వంతుగా ఆమెకు చీరను కానుకగా అందజేసినట్లు డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు, రోహిత్ బాబు చెప్పారు.

# కేర్ హాస్పిటల్స్‌లో బతుకమ్మ పండుగ సందడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ కు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మను కేర్ హాస్పిటల్స్ తన అన్ని యూనిట్లలో ఆనందం గా,ఉత్సాహంగా జరుపుకుంది. వైద్యులు, నర్సులు, సిబ్బంది, రోగులు, సహాయకులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆరోగ్యం, ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలిపారు.ఆసుపత్రి ప్రాంగణం పూలతో కళకళలాడగా, బతుకమ్మ పాటలు, నృత్యాలు వాతావరణాన్ని పండుగలా మార్చాయి. ఈ వేడుకలు రోగులు, వారి కుటుంబాలకు ఆనందం, కొత్త ఉత్సాహం నింపగా, శారీరక ఆరోగ్యంతో పాటు భావోద్వేగ, సాంస్కృతిక అనుబంధాన్ని కూడా కేర్ హాస్పిటల్స్ ప్రోత్సహిస్తుందని ఈ వేడుక మరొకసారి చూపించింది.

# సరస్వతీ పుత్రుడు సుంకవల్లి సత్తిరాజును వరించిన అక్షర శిల్పి అవార్డు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు ను విశ్వ జనని ఫౌండేషన్ వారు అక్షర శిల్పి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సుంకవల్లి మాట్లాడుతూ.. అవార్డులు ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి మరెన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టడానికి తమలో స్ఫూర్తిని కలగజేస్తాయని అన్నారు. అవార్డును తనకు ప్రకటించిన విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడుతూ, సత్తిరాజు స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలతో, వాగ్దాటితో పలువురి ప్రశంసలు అందుకున్న వ్యక్తిగా కీర్తించారు. ఆయన విభిన్న రంగాలలో కృషి చేస్తూ, ఎగిసిపడే కడలి తరంగం లాగా నిత్య నూతనంగా కనిపిస్తుంటారని తెలిపారు. తన వాగ్దాటితో యువతకు, విద్యార్థులకు అనేక అంశాల్లో అవగాహన కలిగించడమే కాకుండా వారికి ఉచిత పుస్తకాలని పంపిణీ చేస్తూ తన సామాజిక బాధ్యతను సైతం నెరవేరుస్తున్నాడని తెలిపారు. ప్రతిభ పరీక్షలను నిర్వహిస్తూ నగదు, బహుమతులతో పాటు అనేక విలువైన బహుమతులను అందించి వారిలోని ప్రతిభను ప్రోత్సహిస్తూ సామాజిక బాధ్యతను నెరవేరుస్తూ ఉంటారని చెప్పారు. ఆయన తన 15వ పేట నుండి విలక్షణమైన శైలితో రచన వ్యాసంగాలు చేస్తూ ఉభయ రాష్ట్రాల్లో దాదాపు అన్ని పత్రికలకు వ్యాసాలు రాస్తు, నేటికీ ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా కొనసాగుతున్నారని తెలిపారు. ఎన్నో కవితలను రచిస్తూ, అక్షరాలనే ఆయుధాలుగా మలుచుకొని విశ్లేషకునిగా మోటివేషనల్ స్పీకర్ గా పేరెన్నిక గన్నారని వెల్లడించారు. ఆయనకు తమ సంస్థ అక్షర శిల్పి అవార్డు ప్రకటించడం సముచిత సత్కారంగా భావిస్తున్నామని ఆయనతో పాటు పలువురు అభినందించారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ : పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



### ఆడపడుచుల అపురూప పండుగ బతుకమ్మ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆ పువ్వులనే దేవతగా పూజించే అతి గొప్ప పర్వదినం బతుకమ్మ పండుగ అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు.సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీ లో ఏర్పాట్లు చేసన బతుకమ్మ వేడుకల్లో పిఏసి చైర్మన్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ... సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని అన్నారు. అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని గాంధీ గారు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్‌కు జన్మదిన శుభాకాంక్షలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో కమిషనర్ ను కలిసి శాలువతో సత్కరించి అభిమానాన్ని చాటు కున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నగరాభివృద్ధికి ఎనలేని ప్రణాళికలు రచించారని తెలిపారు. బస్తీల ప్రజలు వర్ష ప్రభావాలకు లోనైనప్పుడు ప్రత్యక్ష పర్యటనలు చేస్తూ ప్రజలకు, కార్పోరేటర్లకు అండగా నిలిచారని అన్నారు. ఏ సమయంలో కమిషనరేట్ కు వచ్చిన తమ డివిజన్ సమస్యలు విని క్షణాల మీద సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. కమిషనర్ గా తన సేవలు పట్ల కార్పొరేటర్ గా తాను సంతృప్తికరంగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

# బిమ్‌పై పట్టు - ప్రగతికి మెట్టు

### గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ముగిసిన రెండు రోజుల కార్యశాల





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బిమ్) %-%కేవలం త్రీడీ మోడలింగ్ మాత్రమే కాకుండా,ప్రాజెక్టు ఆసాంతం, అంటే ప్రణాళిక,డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలలో మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడే ప్రక్రియ %-% పై పట్టు సాధిస్తే మంచి రూపశిల్పులుగా రాణించి, అభివృద్ధి పథంలో పయనించవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో రెండు-దశల బిమ్ కార్యశాలను విజయవంతంగా నిర్వహించి, భవిష్యత్తులో ఆర్కిటెక్చర్ కు అవసరమైన అత్యాధునిక డిజిటల్ డిజైన్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించారు. మొదటి దశలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆకాంక్ష ప్రియదర్శిని అంతర్గత శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు స్థాయిలు, గ్రిడ్లు, గోడలు, కుటుంబాలు, వీక్షణలు, డాక్యుమెంటేషన్ వర్క్ ఫ్లో లు వంటి బిమ్ ప్రాథమిక అంశాలను పరిచయం చేశారు. భవనాల భౌతిక, క్రియాత్మక అంశాలను డిజిటల్ గా సూచించడంలో ఇది బలమైన పునాదిని అందించింది. ఏఈసీ శాస్త్ర ఇన్ స్టిట్యూట్ తో కలిసి నిర్వహించిన రెండవ దశ శిక్షణకు ఆటోడెస్క్ సర్టిఫైడ్ ఇన్ స్ట్రక్టర్, అనుభవజ్ఞుడైన బిమ్ ఇంజనీర్ సతీష్ తన్నీరి నాయకత్వం వహించారు. అధునాతన సెషన్లు విజువలైజేషన్, మెటీరియల్ అప్లికేషన్లు, ప్రొఫెషనల్ ప్రజెంటేషన్ టెక్నిక్లపై దృష్టి సారించాయి. డిజిటల్ మోడళ్లను ప్రభావవంతమైన ఆర్కిటెక్చరల్ కథనాలుగా విద్యార్థులు మార్చగలిగేలా తర్ఫీదునిచ్చారు.

ఈ కార్యశాలను గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎన్. కీర్తి నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. ఆకాంక్ష ప్రియదర్శిని సమన్వయం చేశారు. ఈ శిక్షణ ముగిసే సమయానికి విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ముందుకు ఆలోచించే మనస్తత్వాన్ని కూడా అలవరచుకున్నారు. ఈ అత్యాధునిక బిమ్ ఆధారిత ఆర్కిటెక్చరల్ వృత్తిలో రాణించడానికి వారిని సిద్ధం చేశారు.



## నామాలగుండు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ వేడుక ల్లో పాల్గొని సందడి చేశారు. స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. నామాలగుండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పాల్గొన్నారు. యువ నేతలతో పాటు కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### బీజేపీ మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సీతాఫలమండి డివిజన్ ఇందిరానగర్ కాలనీలో బీజేవైఎం సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు జరిగిన దుర్గామాత పూజా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరినీ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సందీప్ ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా విశ్వవిద్యాలయం, అపోలో హెల్త్‌కేర్ ఒప్పందం

**- అలైడ్ హెల్త్ సైన్సెస్ బ్యాచిలర్ ప్రోగ్రామ్‌ల కోసం.. - అధిక డిమాండ్ ఉన్న అనస్తీషియా, ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, మెడికల్ లాబొరేటరీ, కార్డియోవాస్కులర్ టెక్నాలజీ తదితర కోర్సులు - అపోలో హాస్పిటల్స్, అనుబంధ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ల ద్వారా ఉద్యోగావకాశాలు**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ కొరత తీర్చడమే లక్ష్యంగా మహీంద్రా విశ్వవిద్యాలయం, అపోలో హెల్త్‌కేర్ అకాడమీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంలో భాగంగా అలైడ్ హెల్త్ సైన్సెస్ బ్యాచిలర్ కోర్సులు అందించనున్నారు. అధిక డిమాండ్ ఉన్న స్పెషలైజేషన్‌లలో ముఖ్యంగా అనస్తీషియా %ఽ% ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ, కార్డియోవాస్కులర్ టెక్నాలజీ తదితర కోర్సులు ఉన్నాయి. మహీంద్రా యూనివర్సిటీ ఆధునిక విద్యా వనరులు, అపోలో హెల్త్‌కేర్ అకాడమీ క్లినికల్ నైపుణ్యం కలయికతో ఈ కోర్సులు ఆరోగ్య రంగ అవసరాలకు సరిపోయే గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దనున్నాయి. జాతీయ అలైడ్ %ఽ% హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఈ కోర్సుల పాఠ్యాంశాలు రూపొందించనున్నారు. దీని వల్ల జాతీయ స్థాయి నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులకు గ్లోబల్ గుర్తింపు కూడా లభిస్తుంది. విద్యార్థులకు అపోలో హాస్పిటల్స్, అనుబంధ హెల్త్‌కేర్ సదుపాయాలలో క్లినికల్ రొటేషన్లు లభిస్తాయి. చివరి సంవత్సరంలో ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అనేక దేశాల హెల్త్‌కేర్ సిస్టమ్స్.. అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ కొరత తీవ్రమవుతోందని హెచ్చరిస్తున్నాయి. జనాభా వృద్ధి, ఆరోగ్య సేవలపై పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ కొరత బాగా పెరుగుతుంది. ఈ కొత్త కార్యక్రమం విద్యార్థులను నైపుణ్యంతో, ఆత్మవిశ్వాసంతో, మొదటి రోజు నుంచే ఆరోగ్య రంగానికి సేవ చేయగలిగేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది.

## స్విట్జర్లాండ్‌లో బతుకమ్మ వేడుకలు!: విశ్వకర్మ



ముషీరాబాద్ మేజర్ న్యూస్:భాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ పర్యాటక సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో మొదటిసారి ఇండియన్ అసోసియేషన్, బెర్న్, స్విజార్లండ్ నందు బతుకమ్మ ఉత్సవాన్ని నిర్వహించారు.పర్యాటక సాంస్కృతిక మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు అంతర్జాల వేదికగా పాల్గొని శుభాకాంక్షలు అందించారు. బెర్న్ నగరం తో పాటు , జెనివా, లౌసానే, జూరిచ్ నగరాలలో నివసించే తెలుగు వారందరి తో పాటు ఇతర రాష్ట్రాల భారతీయులు అలాగే జర్మనీ నుండి పెద్ద ఎత్తున మహిళలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. హైదరాబాద్ కు చెందిన కూచిపూడి కళాకారిని కూచిపూడి నృత్యం, స్థానిక చిన్నారులచే నృత్య ప్రదర్శనల అనంతరం మహిళలందరు బతుకమ్మ ఆట- పాటలో ఉత్సహంగా పాల్గొన్నారు.ఇండియన్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజ్ సింగ్, కార్యదర్శి వేదాంతం కిరణ్,బావిగడ్డ బ్రహ్మానందరెడ్డి పర్యవేక్షించారు.



మూసాపేట్ లోనీ కేపీ ఏం గ్రౌండ్ వద్ద యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చున్ను పాషా, తూము మనోజ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక దుర్గ దేవాలయం వార్షికోత్సవాలలో చండీ హోమం

### హాజరైప మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, హై కోర్టు న్యాయమూర్తి వాకిటి రామక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్యే దేవిరెడ్డి, బూడిద నందారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం 17వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ కనక దుర్గ అమ్మ వారి సన్నిధిలో శ్రీ దేవి శరన్నవ రాత్రోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మ వారు శ్రీ సరస్వతి రూపంలో దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం పంచామృత అభిషేకం, గణపతి పూజ, బ్రహ్మ శ్రీ కొడకండ్ల రాధాక్రిష్ణ శర్మ చే చండీ హోమం జరిగింది. చండీ హోమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి వాకిటి రామకృష్ణారెడ్డి దంపతులు, అన్న వితరణ దాత బూడిద నందారెడ్డి దంపతులచే చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, ట్రెజరర్ కొండా వీరేశం, బూడిద యుగందర్‌రెడ్డి, దేవిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, బాదం జగదీశ్వర్, రామస్వామి కృష్ణారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి చే ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి హై కోర్టు న్యాయమూర్తి దంపతులను ఘనంగా సన్మానించి వేద పండితులచే ఆశీర్వదించారు.

## శ్రీదుర్గా దేవి మాతా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జియాగూడలోని శ్రీమహంకాళి అమ్మవారు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయంలో అమ్మవారు ప్రత్యేకంగా శ్రీ దుర్గాదేవి మాతా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ కార్యక్రమాలు అప్పారావు శాస్త్రి పంతులు,దేవాలయ అర్చకులు భరద్వాజ్ పంతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా విభిన్నమైన పుష్పాలతో అందంగా అలంకరించారు. ప్రతిరోజు అమ్మవారి ఆలయంలో ఉదయం 6.00 గంటలకు పంచామృత అభిషేకం,హోమం,హారతి, సాయంత్రి 6.30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన,అఖండ హారతి,పల్లకి సేవ అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శరన్నరాత్రి ఉత్సవాల్లో ఆలయ పూజా కమిటీ,మహిళా కమిటీ, యువతీ,యువకుల సేవా కమిటీ కార్యవర్గంప్రతినిధులు తమవంతు నిత్యం ఆలయంలో చేపడుతున్న పూజా,ఉత్సవాల కార్యక్రమంలో భాగస్వామ్యంఅయి సేవలు అందిస్తున్నారు.

# హరిహరపురం శ్రీ త్రిశక్తి దేవాలయంలో ఘనంగా శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు

- తొమ్మిదవ రోజు మంగళవారం చండీ హోమం
- ఉత్సవాలకు హాజరైన ప్రజా ప్రతినిదులు, ప్రముఖులు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీలోని శ్రీ త్రిశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవరోజు శ్రీ మహా దుర్గాదేవిని శ్రీశ్రీశ్రీ విజయదుర్గా దేవిగా, శ్రీ మహా సరస్వతి దేవిని శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి దేవిగా, శ్రీ మహాలక్ష్మి దేవిని శ్రీశ్రీశ్రీ సంతానలక్ష్మి దేవిగా పురోహితులు సుధాకర్ శర్మ, వారి సహాయకులు శివకుమార్, సాయిలతో కలిసి అలంకరించారు. భక్తులకు ఆలయ కమిటి సభ్యులు, వాలంటీర్లు పూజా కార్యక్రమాలు, తీర్ద ప్రసాదాలు ఏర్పాట్లు చేశారు. తొమ్మిదవ రోజు చండీ హోమమఉ నిర్వహించారు. ఉత్సవాలకు స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి దంపతులు అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో సంకల్ప్ కర్త, ఆలయ చైర్మన్ డి. విజయభాస్కర్, మేనేజింగ్ ట్రస్టీ ఎన్. నారాయణరెడ్డి, కోశాధికారి ట్రస్టీ కె. రవీంద్రకుమార్, జాయింట్ మేనేజర్ ట్రస్టీ గోవిందనాయక్ జాయింట్ మేనేజర్ ట్రస్టీ ప్రవీణ్‌రాయుడు, ట్రస్టీ స్వతంత్రరెడ్డి, రవీంద్రారెడ్డి, డాక్టర్ భగవాన్‌రెడ్డి, శ్రీ హరిరెడ్డి, కౌన్సిల్ చైర్మన్ వెంకటయ్య, రంగనాధం, విఎకె మూర్తి, వెంకటేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, ప్రసాద్, శివకాంత్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ మహిళా ధర్మకర్తలు, అమ్మ వార్ల సేవకులు రజిత, సరళ, సులోచన, రమాదేవి, సరోజనమ్మ, చంద్రకళ, శారద, మధుమతి, రాధిక, మౌనికారెడ్డి, వరలక్ష్మి, హేమ, ఉమ, సరోజిని, వరలక్ష్మి, అనితలు పాల్గొనగా, హరిహరపుం కాలనీ అసోసియేషన్ నుండి గౌరవాధ్యక్షులు కెవిఎన్ రెడ్డి, శంకర్‌గౌడ్ ప్రసిడెంట్, మురళీక్రిష్ణ వైస్ ప్రసిడెంట్, జనరల్ సెక్రటరీ సందీప్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృద్వీ, ట్రెజరర్ రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.




# 'లయన్స్ డిస్ట్రిక్ట్-320ఏ' జిల్లా



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'బెస్ట్ కల్చరల్ కోఆర్డినేటర్' అవార్డు అందుకున్న డా.ఇ.ఎస్..సూర్యనారాయణ! ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'లయన్స్ డిస్ట్రిక్ట్-320ఏ' జిల్లా బెస్ట్ కల్చరల్ కో ఆర్డినేటర్ అవార్డు లయన్ డా.ఇ.ఎస్.సూర్యనారాయణ అవార్డు అందుకున్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షులు సాంస్కృతిక సామాజిక సేవకులు లయన్ డా.ఇ.ఎస్. సూర్యనారాయణ అవార్డు, గౌరవాన్ని అందుకున్నారు.లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ(2024-25)గవర్నర్ లయన్ డా.కోటేశ్వరరావు ఈ అవార్డును ప్రదానం చేసారు. జిల్లా గవర్నర్ లయన్ డా. మహేందర్, కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లయన్ ఆర్.సునిల్‌కుమాం (ఇంటర్నేషనల్ పాస్ట్ గవర్నర్), వీడీజీ లయన్ సురేష్ జగ్నాని, డా.శశికాంత్ .పీఆర్‌కే నాగరాజు,సుధాకర్,మహేష్ నైనాదేవి తదితరులు హాజరయ్యారు.

# ఎ.పి.ఆర్ క్రిస్టల్ విల్లాస్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### ఆట, పాటలు, దాండియా నృత్యాలతో మహిళల సందడి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎ.పి.ఆర్ క్రిస్టల్ ఎవెన్యూ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విల్లాస్‌లోని మహి ళలు అందంగా తాయరు చేసిన బతుకమ్మలతో ఒక చోట చేరి ఆట, పాటలతో పాటు దాండియా నృత్యాలు చేసి సందడిగా గడిపారు. విశేషంగా హాజరైన కాలనీ వాసులతో విల్లాస్‌లో సంబరాలు అంబరాన్నిఅంటాయి. ఈ సందర్బంగా ఉత్తమంగా ఉన్న బతుకమ్మలకు బహుమతులను ప్రకటించారు. మొదటి బహుమతి యం. ప్రణీత, రెండవ బహుమతి ఎస్. సుధ, మూడవ బహుమతి వి. నిర్మల, కన్సోలేషన్ బహుమతులు ఎస్. లలిత, పి.జ్యోతిలు దక్కించుకున్నారు. న్యాయ నిర్ణేతులుగా తరుణ్‌చందర్, యస్. సుధాకర్, ఎ.వి. చంద్రమోహన్, ఇందువదన, మాలతిలు వ్యవహరించారు. అక్టోబర్ 2వ తేదీన జరుగనున్న దసరా పండుగను కాలనీ వాసులంతా హాజ్రై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్ అధ్యక్షులు పి.వి.వి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యం. అశోక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్



రామ్మోహన్, అంజిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సాగర్ కలాల్, వెంకట్‌రెడ్డి, ట్రెజరర్ వీరాస్వామి, జాయింట్ ట్రెజరర్ సురేష్‌కుమార్, సభ్యులు లక్ష్మీకాంత్‌రెడ్డి, నీరజ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## నాగులూరి నర్సింహ పబ్లిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా జీహెచ్‌ఎంసి పార్క్ నాగులూరి నరసింహ పబ్లిక్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం బతుకమ్మ ఆడిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ఆంజయ్య, వెంకట్, కేబుల్ శ్రీను, సతీష్, సంపత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మెహదీ జంగ్ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవ కమిటి వారి ఆహ్వానం మేరకు కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు, తీర్ధ ప్రసాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజకు హజరైన కార్పొరేటర్ , బీజేపీ నాయకులను, ఉత్సవ నిర్వాహాకులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజే కాలనీ సింగ్, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్‌లో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లోన హైదర్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఏర్పాటుచేసిన ఆట పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కూకట్ పల్లి శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ పండుగలు కులాలకు మతాలకు అతీతంగా అందరు జరుపుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే పార్టీ నాయకుడు సిందం శ్రీకాంత్ ను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ రావు, ఖదీర్, రాము, విష్ణు, నరేందర్ రెడ్డి ,సదా రమేష్, మహ్మద్ రషీద్, నాకా శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, అబ్దుల్ సత్తార్, అషు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్‌ను నిలబెట్టడమే లక్ష్యం

## - ప్రధాని మోదీ 'ఆరెంజ్ ఎకానమీ' స్ఫూర్తి - గ్రేడియెంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశాన్ని గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా నిలబెట్టడమే తమ లక్ష్యమని గ్రేడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్ తెలిపారు. హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో వార్షిక బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే మూడేళ్లలో భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా మార్కెట్లలో విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇందుకు ఐదు వేల కోట్లు పెట్టుబడి పెడతామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆరెంజ్ ఎకానమీ' రోడ్ మ్యాప్ ప్రేరణతో ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో సంస్కృతి, సృజనాత్మకత, మీడియా ప్రధాన వృద్ధి ఇంధనాలుగా మారుతున్నాయని వివరించారు. భారతదేశపు అతిపెద్ద ఫ్యాషన్ టూర్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. కొత్త బ్రాండింగ్ ఐడెంటిటీగా 'గ్రేడియెంటే ఏషియన్ ఫ్యాషన్ టూర్ ఇండియా' గా వస్తున్నామన్నారు. దీని ద్వారా



సాంస్కృతిక, ఫ్యాషన్ పెంపొందించడం, అంతర్జాతీయ సహకారాలు ఏర్పరచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ వేదిక ద్వారా భారతీయ డిజైనర్లు, మోడల్స్, క్రియేటర్లకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు కల్పించాలన్నదే తమ అభిమతం అన్నారు. "మిస్టర్, మిస్, మిసెస్ మహారాష్ట్ర' అనే సృజనాత్మక వేదికను ప్రారంభించామన్నారు.

# తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ... మాధవరం స్వాతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాధవరం స్వాతి అన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మాధవరం స్వాతి రామారావు కుటుంబ సభ్యులు తో కలిసి ఇంటి వద్ద బతుకమ్మను పెట్టి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ ఉట్టిపడేలా ఆటపాటలతో బతుకమ్మను పూజించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అని అన్నారు.

బతుకమ్మ సంబరాలు తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా జరుగుతాయని సందర్భంగా వారు తెలిపారు. అనంతరం ఐడియల్ చెరువు వద్ద వద్ద బతుకమ్మను నిమజ్జనం చేశారు.

### దసరా పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మాత్రమే తొలగించడం దుర్మార్గం: సిందం శ్రీకాంత్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ దసరా పండుగని పురస్కరించుకొని నిజాంపేట్ రోడ్ జెఎన్టియు వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం దుర్మార్గం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు పక్కనే ఉన్న బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించకుండా, కొందరు స్వార్థ రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నట్టు వారి సూచనల మేరకు కేవలము బిఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం అధికారులకు తగదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద ఎన్నికై ప్రజలను మోసం చేసి భూ దందాలు చేసుకోవడానికి పార్టీ మారిన కొందరు కబ్జాకోర్ నాయకులు చేస్తున్న కుట్రలో భాగంగానే ఫ్లెక్సీలు తొలగించారని ఆయన తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్టు బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి ఇప్పుడు ద్రోహుల వలె బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించడం అంటే వారి



దిగజారుడుతనంకి నిదర్శనం అని సిందం శ్రీకాంత్ తీవ్రంగా ఆక్షేపించారు. ఈ స్వార్థ రాజకీయ నాయకులకి త్వరలో రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్స్ లో ప్రజలే సరైన విధంగా గడ్డి పెట్టే రోజు దగ్గర్లో ఉన్నాయని ఆయన అన్నారు.



బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరిగిన 36 వ (3వ పుష్కరం) బ్రహ్మోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హరి చందు, ఆలయ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బిచ్చయ్య నాయక్, అడ్వైజర్లు మూర్తి, యాదగిరి రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సికింద్రాబాద్‌లో మాటర్ కొత్త ఎక్స్‌పీరియన్స్ హబ్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఇన్నోవేటర్ మాటర్ తెలంగాణలో తన రిటైల్ నెట్‌వర్క్‌ను విస్తరించింది. సికింద్రాబాద్, ఖమ్మం నగరాల్లో కొత్త ఎక్స్‌పీరియన్స్ హబ్‌లను ఘనంగా ప్రారంభించింది. శుభ్రమైన, కనెక్ట్ అయిన, సుస్థిరమైన రవాణా వైపు ప్రజలను తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాటర్ లీడర్‌షిప్ టీమ్, డీలర్ భాగస్వాములు, మోటార్‌బైక్ అభిమానులు హాజరయ్యారు. మాటర్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఓఓ అరుణ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ "తెలంగాణ టెక్నాలజీ, సస్టైనబిలిటీ రంగాల్లో ముందంజలో ఉంది. సికింద్రాబాద్, ఖమ్మంలోని కొత్త హబ్‌ల ద్వారా ప్రజలు ప్రపంచస్థాయి ఈవీ టెక్నాలజీని దగ్గరగా అనుభవించే అవకాశం పొందుతారు. మా ఏరా మోడల్ ద్వారా రైడర్లకు శుభ్రమైన ప్రయాణమే కాకుండా, ఉల్లాసభరితమైన డ్రైవింగ్ అనుభవం అందిస్తాం" అని తెలిపారు. డీలర్ ప్రిన్సిపల్స్ నలం సాయి వినీత్, మహేష్ చౌదరి మాట్లాడుతూ "సికింద్రాబాద్ నగరం కొత్త రవాణా అధ్యాయానికి సిద్ధమవుతోంది. మాటర్‌తో కలిసి ఈవీ అనుభవాన్ని అందించడంలో మాకు గర్వంగా ఉంది. ఏరాతో ఇన్నోవేషన్, పెర్ఫార్మెన్స్ కలిసిన ప్రత్యేక అనుభవం రైడర్లకు లభిస్తుంది" అన్నారు. మాటర్ ఏరా 5000 ప్రపంచపు మొదటి గియర్డ్ ఎలక్ట్రిక్ మోటార్‌బైక్. హైపర్‌షిఫ్ట్ 4-స్పీడ్ గేర్‌బాక్స్, 172 కిలోమీటర్ల రేంజ్, 7 అంగుళాల స్మార్ట్ టచ్ డాష్‌బోర్డ్, లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీ వంటి ప్రత్యేకతలతో ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సంప్రదాయ గియర్ రైడింగ్ ఆనందాన్ని ఎలక్ట్రిక్ పవర్ సామర్థ్యంతో కలిపి భవిష్యత్ మొబిలిటీకి మార్గం చూపుతోంది. సికింద్రాబాద్‌లోని కారా?నా ప్రాంతం, విక్రంపురి కాలనీ, జనకపురి వద్ద కొత్త ఎక్స్‌పీరియన్స్ హబ్ ఏర్పాటు చేశారు. ఇందులో సందర్శకులు ఫిజిటల్ ఎన్విరాన్‌మెంట్లో డిజిటల్ అనుభవం (ప్రత్యక్ష టెస్ట్ రైడ్స్) ఏరా ప్రత్యేకతలను అనుభవించే అవకాశం పొందనున్నారు.

# అరిజోనాలో బతుకమ్మ, దసరా వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇది తెలుగు ఆత్మకు ప్రతిబింబం, ఇది మన సంస్కృతికి సజీవ సాక్ష్యం, ఇది సంప్రదాయాలపై మనకున్న అచంచల విశ్వాసానికి ప్రతీక. ఎన్నో వేల మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మ, దసరా పండుగను మన తెలుగు వారు ఘనంగా జరుపుకున్నారు. అరిజోనాలో నిర్వహించిన టీటీఏ మెగా బతుకమ్మ, దసరా వేడుక ఘనంగా జరిగింది. 3,500 మందికి పైగా వివిధ వర్గాల వారు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించినందుకు ఎంతో ఆనందంగా ఉన్నామన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ జ్యోతి రెడ్డి దుడిపాల, ప్రవీణ్ సమల, స్టేట్ కోఆర్డినేటర్స్ శ్రవణ్ కుమార్ గంప, వసంత సుమంత్, రామకృష్ణ నల్ల, రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ అనూప్ గోదిశాల, అవినాష్ రెడ్డి నంద్యాల, దినేష్ రెడ్డి సుదుల, వాసవి రెడ్డి లింగాల, వినోద్ గార్డ్స్, కోశాధికారులు పంకజ్ కుమార్ పడాల, ప్రదీప్ చందుపట్ల తదితరులు పాల్గొన్నారు.

# అభినందన!!- బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాజీ హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాకిస్తాన్‌పై జరిగిన తాజా ఆసియ కప్ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మను అభినందించారు. దత్తాత్రేయ తిలక్ వర్మతో ఫోన్‌లో మాట్లాడి స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పట్టుదల, ప్రతిభ, పోరాట స్ఫూర్తిని ప్రశంసిస్తూ, ఈ విజయం దేశానికి గౌరవాన్ని తీసుకురావడంతో పాటు తెలంగాణ గర్వించేదిగా నిలిచిందని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ అర్ధ శతకంతో మెరుస్తూ భారత జట్టు విజయాన్ని సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు. అలాగే భవిష్యత్తులో కూడా తిలక్ వర్మ అంతర్జాతీయ వేదికపై రాణించి, తెలంగాణ యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాడనే నమ్మకం వ్యక్తం చేశారు.

# మల్కాజిగిరిలో ఘనంగా సద్దుల బతుకమ్మ, శరన్నవరాత్రి ఉత్సవాలు

● ముఖ్య అతిథిగా హజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ● అమ్మవారిని దర్శించి, ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే మర్రి ● మహిళలతో కలిసి దాండియా ఆడిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగి : నియోజకవర్గంలోని గౌతంనగర్, ఈస్ట్ ఆనం ద్ బాగ్, వినాయక్ నగర్, డివిజన్ లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆహ్వానం మేరకు సోమవారం రాత్రి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అమ్మవారి ప్రత్యేక పూజకు హజరై ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పలం కాలనీలలో మహిళలు ఆహ్వానం మేరకు సద్దుల బతుకమ్మ ఉత్స వాలను పర్యవేక్షించారు. దేవీ మండపాల వద్ద ఎమ్మెల్యే, స్థానికులతో కలిసి దాండియా ఆడారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి అలం కరణ పూజలు నిర్వహించి విద్యార్థులకు రాత పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలతో కలిసి దాం డియా నృత్యాల్లో పాల్గొని ప్రజలను అలరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "నవరా త్రులు శక్తి, ధర్మం, విజయానికి సంకేతాలు అన్నారు. ఇటువంటి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, ఆధ్యాత్మి కతను పెంపొంది స్తాయని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వా ములు కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొ రేటర్ మేకల సునీత రాముయాదవ్, మాజీ కౌన్సిలర్ మురళీధర్ రావు, సంఘ సేవకులు మండల రాధాకృష్ణయాదవ్, వీరేశంయాదవ్, వెంకటరమణ, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసి వెంకన్న, మేకల రాముయాదవ్, మురుగేష్, మండలి చిన్నా యాదవ్, నవీన్ యాదవ్, హేమంత్ పటేల్, ధర్మేష్ యాదవ్, సర్వేశ్ యాదవ్, హేమంత్ రెడ్డి, బాలకృష్ణ, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, పిట్ట ల శ్రీనివాస్, జంగరాజు, సంపత్ యాదవ్, నర్సింగ్ రావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తా

● శాంతిభద్రతల పరిరక్షణ–ట్రాఫిక్–రోడ్డు భద్రత–మహిళల –చిన్నారుల భద్రతకు పెద్దపీటం ● డ్రగ్స్ మహామ్మారి –సైబర్ క్రైమ్‌ల పై ఉక్కుపాదం మోపుతాం ● ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతున్న కల్తీ ఆహారం తయారిదారుల ముఠా భరతం పడతాం ● నగరంలో ట్రాఫిక్ సమస్యపై – డ్రంక్ అండ్ డ్రై పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తాం– నూతన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలో పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు, నగర ప్రజల భద్రతకు ఈ నూతన విధానం ఎంతో దోహదం చేస్తుందని హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర నూతన పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ,ట్రాఫిక్ –రోడ్డు భద్రత,మహిళా–చిన్నారుల భద్రత,టెక్నాలజీలో ఏ.ఐ. వినియోగం,సైబర్ క్రైమ్–ఆర్థిక నేరాల నియంత్రణ,24/7 సిటిజన్ సర్వీసెస్–సిబ్బంది సంక్షేమం,తదితర అంశాలపై నగర పోలీసులు ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మహామ్మారిపై ఉక్కుపాదం మోపుతామని, గతంలో నమోదు చేసిన డ్రగ్స్ కేసులను పునః పరిశీలించి, డ్రగ్స్ మూలాల్లోకివెళ్ళి బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. హెచ్ న్యూ బృందాన్ని మరింత బలోపేతం చేసి,"సే నో టు డ్రగ్స్" ప్రచారం మాదిరిగా డ్రగ్స్‌పైకూడా ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్స్ బారిన ఏక్కువగా వృద్ధులు పడుతున్నందుకు ఆయన ఆందోళనను వ్యక్తంచేశారు. డిజిటల్ అరెస్ట్,స్టాక్ మార్కెట్ మోసాలకు గురిఅవుతున్నారని, సైబర్ నేరాలు,డ్రగ్స్ నియంత్రణపై కాలనీలు,అపార్టుమెంట్లు,బస్తీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కల్తీ ఆహారం అనేది ప్రజల ఆరోగ్యానికి ఎంతో పెను ముప్పుగా మారిందని, కల్తీ ముఠాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి దీర్ఘ కాలిక లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తామన్నారు. రోడ్లపై ప్రజల సమయాన్ని ఏమాత్రం వృధా కాకుండా సమయాన్ని ఆదా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవారు రోడ్లపై తిరిగే సూసైడ్ బాంబులవంటివారని,ఆలాంటి వారిని ఏమాత్రం ఉపేక్షించం అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఆడ పిల్లలు,చిన్నారులపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,ఎంతో కష్టపడి పనిచేసే హైదరాబాద్ పోలీసుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని, ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించ,ప్రత్యేకంగా రివార్డులు అందజేస్తామన్నారు. మత సామరస్యానికి మారుపేరుగా హైదరాబాద్ నగరం నిలిచిందని,ఇక్కడి ప్రజలందరు కల్సిమెల్సి ఉంటారని,అందుకే ఈ నగరం "గంగా యమున తెహజీబ్ "సంస్కృతిని ముందుకు తీసుకెళ్ళుతుందని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అదనపు పోలీస్ కమీషనర్ పి. విశ్వ ప్రసాద్, నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవీస్,జాయింట్ సి.పి. అడ్మిన్ పరిమళ హనా నూతన్‌తోపాటు పలువురు డి.సి.పి.లు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు జీవన్ కుమార్, అబ్దుల్ సత్తార్‌లకు సన్మానం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు పనిచేస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన జీహెచ్‌ఎంసీ సహాయ మున్సిపల్ కమిషనర్ జీవన్ కుమార్, మోటార్ సైకిల్ ఆర్డర్ అబ్దుల్ సత్తార్ లకు సిపిఆర్ఓ విభాగం ఘనంగా సన్మానించింది.జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ పరిపాలన విభాగంలో సహాయ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న జీ జీవన్ కుమార్ గతంలో సిపిఆర్ఓ విభాగం సుదీర్ఘకాలం సేవలంది ంచారు.సిపిఆర్ఓ విభాగం లో మోటార్ సైకిల్ ఆర్డర్ గా అబ్దుల్ సత్తార్ పనిచేస్తు న్నారు.వీరిద్దరూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. పిఆర్ఓ మామిండ్ల దశరథం, పూర్వ సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, ఏఎంసీ శారద, పర్యవేక్షకులు మహేశ్వరి, పద్మ, సక్కుబాయి, ఫోటో గ్రాఫర్ రమేష్, ఉద్యోగులు శాలువా , పూల దండలతో ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో అన్నింట విజయం

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుర్గమ్మ ఆశీస్సులతో అన్నింట విజయం చేకూరుతుందని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ శ్రీ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు ప్రజలుకు సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ బాధా నివారణ కలగాలని, అన్నింట విజయం లభించాలని కోరుతూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ దుర్గామాత దేవి పాసుపతం హెూమంలో పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విజయదశమి మహెూత్సవంలో భాగంగా శ్రీ దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో తొమ్మిదవ రోజు హెూమం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. శ్రీ దుర్గమాత దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ పాదా నివారణ కలుగునని, అన్నింట విజయం లభించునని తెలిపారు. అదేవిధంగా ఈరోజు భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి, కడియాల ఇందిరా, బొర్రా అశోక్, బొర్రా చందు, కొలన్ మహిపాల్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఆదిరెడ్డి, రామానాయుడు, కృష్ణ, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

# కళ్ళను కట్టిపడేసిన మహిషాసుర సంహారం

## నవ దుర్గ నృత్య నాటకం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : దుర్గా దేవీ మాత పురాణ గాథను కూచిపూడి శైలిలో నృత్య నాటిక ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చెన్నై కళాకారులు ఆయా పాత్రల్లో ఒదిగి నర్తించి రక్తి కట్టించారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగుతున్న బతుకమ్మ సంబురాలు – సంగీత నృత్యోత్సవాల్లో రెండవ రోజు మంగళవారం చెన్నై కు చెందిన నాట్య గురు వెంపటి ప్రియాంక శిష్య బృందం నవ దుర్గ నృత్య నాటకం ప్రదర్శించారు. బ్రహ్మ, విష్ణువు, శివ పార్వతులు, లక్ష్మీ దేవి అందరూ దుర్గా దేవికి చేసే ప్రార్ధనతో ఈ నృత్య రూపకం ప్రారంభించారు. మహిషా సురుడు కఠోర తపస్సు చేసి మరణం లేని వరం బ్రహ్మ నుంచి పొందడం, ముల్లోకాలను తన అహంకారంతో అల్లాడించడం, దాంతో దేవతలంతా కలసి ఆ రాక్షసుడిని సంహరించమని వేడుకోవడం ఇలా సన్నివేశాలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. దుర్గా శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రమంట, కూష్మాండ, స్కంద, కాత్యాయనీ, కాళరాత్రి, మహా గౌరీ, సిద్ధి ధాత్రి మొత్తం తొమ్మిది రూపాల్లో ఆయుధాలు ధరించిన దుర్గాదేవి తనను తాను ఆయుధంగా మలచుకున్న తీరు కళ్ళను కట్టిపడేసింది. చివరకు మహిషాసురుడు తననే వివాహం చేసుకోమని దుర్గా దేవిని కోరడం, తాను ఆది శక్తి, విశ్వ తల్లి అని హెచ్చరించినా హేళన చేయడం, దాంతో దుర్గ కాళికారూపంలో మహిషా సురుడ్ని చంపడం ఇదీ సూక్ష్మంగా నవ దుర్గ నృత్య నాటకం ఆద్యంతం ఉత్కంఠ భరితంగా ప్రదర్శించి కరతాళ ధ్వనులు అందుకున్నారు. కళారత్న దివంగత వెంపటి రవిశంకర్ రచించి స్వర సంగీత కల్పన చేసిన నవ దుర్గను వెంపటి చిన సత్యం శిష్యురాలు వెంపటి ప్రియాంక నృత్య దర్శకత్వంలో అద్భుతంగా ప్రదర్శించారు. తొలుత హైదరాబాద్ కు చెందిన సూరంపూడి శ్రీమణి బృందం అన్నమయ్య, త్యాగయ్య కీర్తనలు, జానపద భక్తి సంగీతంలో తాదాత్మ్యం కలిగించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ కళా వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బతుకమ్మ సంబురాల్లో దుర్గా మాత నృత్య రూపకం ప్రదర్శించడం సంపూర్ణంగా ఉందన్నారు. ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య కళాకారులను, గాయకులను సత్కరించారు. మురళీకృష్ణ వ్యాఖ్యానం చేయగా ఆర్. వినోద్ కుమార్ సమన్వయం చేశారు.

# ప్రశాంత్‌నగర్ శ్రీ కనక దుర్గ దేవాలయంలో ఘనంగా శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు - 17వ వార్షికోత్సవాలు

### అమ్మ వారిని దర్శించుకున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతుల శశిధర్

### శశిధర్‌ను సత్కరించిన ఆలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, కోశాధికారి వీరేశలింగం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధి ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు, 17వ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మ వారు ప్రతి రోజు ప్రత్యేక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ప్రతి రోజు అమ్మ వారికి అభిషేకం, గణేష్ పూజ, కలశ పూజ, కుంకుమార్చన, హోమం కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయంలో జరుగుతున్న ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్ఎస్ఎస్ అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతుల శశిదర్ దర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారరు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, కోశాధికారి వీరేశలింగం రావినూతుల శశిధర్, శ్యామ్‌ను శాలువాలతో సత్కరించి, తీర్ద ప్రసాదాలు అందజేశారు.



# కవయిత్రి ఎన్.అరుణ ఇక లేరు!

### తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్.గోపి కి సతీమణి వియోగం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఎన్.అరుణ కవయిత్రి. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వవీసీ ఆచార్య ఎన్.గోపీ సతీమణి. సెప్టెంబర్ 26న తనువు చాలించారు. నగరంలోని పలువురు సాహితీవేత్తలు ఓ ప్రకటనలో నివాళులు అర్పించారు. డా.కేవీ రమణాచారి, కిన్నెర రఘురాం, రఘుశ్రీ, శైలజామిత్ర, ఆళ్ళ రామకృష్ణ, తంగెళ్ళపల్లి, ఓయూ, తెలుగు విశ్వవిద్యాలయాల తెలుగు ఫ్యాకల్టీ సిబ్బంది నివాళులు అర్పించారు. నిజామాబాద్, మినార్‌పల్లిలో కవయిత్రి అరుణ 5.6.1949న జన్మించారు. ఎంఎ తెలుగు, బీఈడీ విద్యార్హతలు. 7గ్రంథాలు అరుణ స్వీయ రచనలు వెలువడ్డాయి. మౌనమూ మాట్లాడుతుంది 2004,పాటల పిట్ట, గుప్పెడు గింజలు, అమ్మ ఒక మనిషి, ,హృదయమే వందనం, సూది నా జీవన సూత్రం, నిరీక్షణే ఒక గాయం 2012 - కవయిత్రి అరుణ రచనలు. ఇతర భాషల్లోకి కూడా అరుణ రచనలు అనువాదం అయ్యాయి. జలగీతం- గోపీ కవిత్వం 3సంపుటాలకు ఆమె సంపాదకత్వం వహించారు అరుణ. 2006 తెలుగు విశ్వవిద్యాలయం ధర్మనిధి పురస్కారం,విశ్వసాహితీపురస్కారం, ఎక్స్‌రే పురస్కారం, లేఖిని కవితాపురస్కారం, ఆంధ్రసారస్వతి సమితి, రంగినేని ఎల్లమ్మ పురస్కారం, శ్రీశ్రీకవితాపురస్కారం, అమృతలత అపురూప సాహితీపురస్కారాలు అందుకున్నారు కవయిత్రి అరుణ.

# ఎల్బీనగర్‌లోని అమ్మ వార్ల మండపాలను సందర్శించి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్న సామ మహేశ్వర్‌రెడ్డి

### మహేశ్వర్‌రెడ్డిని శాలువాలతో సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో ఉన్న శ్రీ దుర్గా దేవి మండపాలను ఉత్సవ నిర్వాహకుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు సామ మహేశ్వర్‌రెడ్డి దర్శించుకొని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనస్థలిపురం రైతు బజార్ సమీపంలో దుర్గాస్థలి యూత్ అసోసియేషన్, కాంప్లెక్స్ జైహింద్ బాబు గల్లీలోని భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్, శారదానగర్‌లోని జై భవానియూత్ అసోసియేషన్, హై కోర్టు కాలనీలోని శివశక్తి యూత్ అసోసియేషన్, కర్మన్‌ఘాట్‌లోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు దుర్గా మాత అమ్మ వార్లను దర్శించుకున్న సామ మహేశ్వర్‌రెడ్డిని ఉత్సవ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# జగన్ చారి అదృశ్యం-బీసీ నేత సువర్ణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అల్వాల జగన్ చారి(52),వసంతపురి (మల్కాజ్‌గిరి)సెప్టెంబర్ 12న అదృశ్యమయ్యారు. బీసీసంఘాల మహిళానేత అల్వాల సువర్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈమేరకు మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసామని ఆమె తెలిపారు. ఇప్పటివరకు అదృశ్యమైన జగన్ చారి సతీమణి సువర్ణ ఆవేదన వ్యక్తం చేసారు.



# అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### సాగర్ కాంప్లెక్స్ అమ్మవారి దర్శనంలో కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీ ఫేస్-1, ఫేస్ - 2 కాలనీ వాసులు కలిసి ఘనంగా జరుపుతున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి విశ్వకర్మ కౌషల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలె జగన్నాదం పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫేస్ 1 అద్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావుగుప్తా, మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, భరద్వాజ్, కౌలె అభిషేక్ పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వే ంకటేశ్వర స్వామి

### వారి దేవస్థానం పంచవింశతి వార్షిక బ్రహ్మోత్సవాలు



మంగళవారం ఘనంగా తిరుకళ్యాణోత్సవము - అన్న మహా ప్రసాదం వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జనప్రియ హోమ్స్ చింతల్‌కుంటలోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం పంచవింశతి (ఇరవైఐదవ) వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం తిరుకళ్యాణోత్సవము, తదీయారాధన, అన్న మహా ప్రసాదము కార్యక్రమాలు జరిగాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి అనుగ్రహ మంగళశాసనములతో యజ్ఞ బ్రహ్మ శ్రీమాన్ పరవస్తు రంగాచార్యులు స్వామి వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన తిరుకళ్యాణోత్సవ కార్యక్రమంలో భక్తులు, కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామివార్ల, అమ్మ వారల ఉత్సవ మూర్తులను కాలనీ వీధులలో మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ నూతన రథముపై విశేష ఊరేగింపు కార్యక్రమం జరిగింది. బుధవారం ఉదయం స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం కార్యక్రమం ఉంటుందని ఆలయ ఫౌండర్ చైర్మన్ పి. వి. నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి. నరసింహారావు, ఎస్.వి.జి నాగేశ్వర్‌రావు, ట్రస్ట్ మెంబర్ శ్రీనివాసరాజు, దుర్గాప్రసాద్, జనప్రియ హోమ్స్ కాలనీ అధ్యక్షులు పవన్‌కుమార్‌గుప్తా, శాంతకుమారి, విజయలక్ష్మి, సత్యవతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి అమ్మ వారికి కటికరెడ్డి అరవింద్‌రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ త్రిశక్తి దేవలయంలో జరుగుతున్న ఉత్సవ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిమౌనికరెడ్డి దంపతులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు విజయభాస్కర్, నారాయణరెడ్డి, ఈశ్వర్‌రాయుడు, రవీందర్‌కుమార్, మూర్తి, వెంకటేశ్వర్లు, కాలనీ అధ్యక్షులు శంకర్‌గౌడ్, కాలనీ సెక్రటరీ సందడి సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మురళిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్‌లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా

# బడుగులు రాజ్యాధికారం దిశగా పయనించాలి

- రిజర్వేషన్‌లపై రెడ్డి జాగృతి న్యాయస్థానానికి వెళ్లడం బాధాకరం
- తెలంగాణ సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రభుత్వం అమలు చేసిన 42 శాతం రిజర్వేషన్‌లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా బడుగులు రాజ్యాధికారం దిశగా పయనించాలని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్



ప్రసిడెంట్ నర్ర స్వామి సూచించారు. 42 శాతం రిజర్వేషన్‌ల అమలు పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతు ఈ విషయంపై రెడ్డి జాగృతి సంస్థ న్యాయస్థానానికి వెళ్లడం బాదాకరమని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిషికేషన్ రావడం దాదాపు 3 కోట్ల మంది ఓటర్లు తమ హక్కులను సాధించుకునే అవకాశం వచ్చిన సమయంలో న్యాయస్థానానికి వెళ్లడం హేయమైన చర్య అని, రెడ్డి జాగృతి మిత్రుడు దీనిని విత్ డ్రా చేసుకోవాలని ఈ సందర్భంగా నర్రి స్వామి సవినయంగా విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు. మంగళవారం ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ ఎమ్ ఓ డాక్టర్ సాధన ల ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు, ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం వైద్యులు ఇతర సిబ్బంది కలిసి హుషారైన పాటలతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో భాగం బతకమ్మ అన్నారు. ఆడబిడ్డలు అందమైన పువ్వులతో బతకమ్మను పేర్చి తమ బతుకు చల్లగా చూడమ్మా అంటూ గొప్పగా వేడుకుంటారని అన్నారు. రాష్ట్ర పండగ అయిన ఈ వేడుకల్లో తెలంగాణ ప్రజలంతా ఒక్కటై తారతమ్యాలు లేకుండా గొప్పగా జరుపుకుంటారని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజాసేవ సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫతేనగర్ లోసద్దుల బతుకమ్మ సంబరాలు

### ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ సభ్యులు సూరజ్ తివారి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మహిమగల అతి ప్రాచీనమైన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ శివాలయం చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ పర్యవేక్షణలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ మెంబర్ సూరజ్ తివారి, బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్, పాల్గొన్నారు. ఈ మేరకు ఫతేనగర్ మహిళలు ఆడపడుచులు భారీ సంఖ్యలో శ్రీ శ్రీ పోచమ్మ గుడి వద్దకు చేరుకుని చిత్తుచిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ మా తల్లి బతుకమ్మ అంటూ ఆడి పాడిన తీరు అందరిని ఆకట్టుకుంది. మహిళలు ఆడపడుచులు తీరక్క పువ్వులతో అద్భుతంగా బతుకమ్మలను ఇంటింటా తయారు చేసి డప్పు చప్పులతో బతుకమ్మలను ఎత్తుకొని పోచమ్మ తల్లి గుడి ప్రాంగణానికి తరలివచ్చారు పాడుతూ మహిళలు ఆడపడుచులు బతుకమ్మ పాటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్ కుమార్, కంచి రాజు, నగేష్, మల్లేష్, శ్రీనివాస్, చిట్టిబాబు, రాజు పటేల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పులిపాటి రాజేశ్ కుమార్

### పలువురికి బహుమతుల అందజేత



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజికవర్గం లో గల పలు ప్రాంతాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ బహదూర్ పురా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పాల్గొన్నారు. దూద్ బౌలి మహారాజ్గంజ్ లో రెసిడెన్షనల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు శ్రీ నల్ల పోచమ్మ మందిరంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో కూడా ఆయన పాల్గొన్నారు. స్థానిక మహిళలు వందల సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ని పేర్చి ఆడుతు పడుతూ సంబరాలు చేసుకొని గౌరమ్మని అక్కడే ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిన్న కొలను లో నిమర్జనం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ బతుకమ్మ పేర్చిన 35 మహిళలకు బహుమతులను పులిపాటి రాజేశ్ కుమార్ అందించారు. ఈ సంబరాలు నిర్వహించిన రెసిడెంటిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎస్.హనుమంత రావు, బి.శ్యామ్ సుందర్, ఎం.సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, ఆర్.మహిందర్, రాజ్ కుమార్ తదితరులకు ఈ సందర్భంగా పులిపాటి రాజేశ్ కుమార్ ధన్యవాదములు తెల్పుతూ పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

## శ్రీకృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యం లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ప్రతియేటా సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సంఘం ఆధ్వర్యం లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమం లో అధ్యక్షులు బుడుగు రవీందర్ ఉపాధ్యక్షులు వాసాల తిరుపతి ప్రధాన కార్యదర్శి అమృత సత్తయ్య కోశాధికారి బత్తుల సురేష్, కుల పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

### దుర్గామాత కు ప్రత్యేక పూజలు చేసిన.. ప్రభాకర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధి ఆంజనేయ నగర్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాతను మంగళవారం బాలాజీ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిహెచ్. ప్రభాకర్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, రవి సింగ్, ఎల్లేష్ , వెంకటేష్, రమేష్, గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీ అంజయ్య నగర్ ఫేస్-1, ఎస్ పి ఆర్ హిల్స్, రహమత్ నగర్ డివిజన్ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కో ఆర్డినేటర్ (ఏ ఐ సి సి)కె కె సి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శివ తదితరులు పాల్గొన్నారు
– అల్లాపూర్, మేజర్ న్యూస్

## శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజడ్జెస్ కాలనీలోని శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు కనుల పండువగా జరిగాయి. జడ్జెస్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటి చైర్మన్ బాలగోని అంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి బూరెల భాస్కర్, కోశాధికారి గడ్డం రంగారెడ్డి, వైస్ చైర్మన్ కుమారస్వామి, కమిటి కార్యవర్గ సభ్యులు రాజమణి, లక్ష్మీభాయి, శేషభాయి, గడ్డం ప్రియాంక సురేష్‌రెడ్డి, వాసు కె యాదవ్, వెంకట్‌రెడ్డి, బ్రహ్మయ్య, ఓంకార్, సోమేష్, శ్రీనివాస్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో మంగళవారం మన్యుసూక్త హోమం

#### శ్రీ వారి కళ్యాణం – బతుకమ్మ పండుగ





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం కుజ గ్రహదోష నివారణ, కాల సర్ప దోష నివారణ కోసం మన్యుసూక్త హోమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి తిరువీధి ఉత్సవ కార్యక్రమం, బతుకమ్మ పండుగ కార్యక్రమాలు జరిగాయి. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శ్రీధర్,జె. రామలక్ష్మి, సాంబశివరావు, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు,అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన పూజలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీలో దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు సంతోష్ పంతులు ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో బి.ఎన్.ా ఒడ్డి మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమలా ముదిరాజ్, శ్రీలక్ష్మి, హైమావతి, చంద్రకళ ,లలిత, సరళ, లక్ష్మమ్మ ,సైదమ్మ, ఊరుకొండ రమాదేవి, జై భవాని ఉత్సవ కమిటీ సభ్యులు దీపక్ ముదిరాజ్ ,గోలు వంశీ, వాసు ,రంజిత్ గుప్తా ,మనోహర్, అర్జున్, కార్తీక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం శ్రీ దుర్గా దేవి ( మహా గౌరీ) రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.
**కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్...**

# వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

● కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ● -గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం ఆమె, జీహెచ్ఎంసీ గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలజ పెండింగ్ లో ఉన్న రోడ్డు, కమ్యూనిటీ హాళ్లు, బండ చెరువు శుభ్రత, ఎస్ ఎన్ డీపీలో నాలాల విస్తరణ తదితర అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. తన వినతికి గ్రేటర్ కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించారని త్వరలో ఆయా అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ రోజు కమిషనర్ కర్ణన్ పుట్టినరోజు కావడం తో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఆయనను పూల బొకే,శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ ఎన్ డీపీ (స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్) చీఫ్ ఇంజనీర్‌ను, కార్పొరేటర్ కలిసి వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో వినాయక్ నగర్ డివిజన్ లో చాలా ప్రాంతాలు ముంపు నకు గురి అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక్కసారి వినాయక్‌నగర్ డివిజన్ ను సందర్శించి,



సర్వే చేసి ఎస్ ఎన్ డీపీ పథకంలో నాలా పనులను చేపట్టాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు ఓం ప్రకాష్, సాయిసురేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు అందక బతుకమ్మ-దసరా పండుగకు నోచుకోని బస్తీ దవాఖాన ఉద్యోగులు-పట్టించుకోని సంబంధిత ఉన్నతాధికారులు

## నిత్యం మురికివాడ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేవారికే ఈ దుస్థితి ఏంతవరకు సమంజసం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 బస్తీ దవాఖానాలను ప్రారంభించి,అక్కడి పేద,మధ్యతరగతివర్గాల ప్రజలకు చెంతలోనే వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన "బస్తీ దవాఖానా"లు అక్కడ ప్రతినిత్యం విధులు నిర్వహిస్తున్న " మెడికల్ ఆఫీసర్లు,స్టాఫ్ నర్సులు,సపోర్టింగ్ స్టాఫ్"ల వారి కష్టాలు కన్నీళ్లుగా మారి,నెలసరి జీతాలకోసం గత నాలుగు నెలలుగా ఏదురుచూస్తున్నారు. ఏడాదిలో అతిపెద్ద పెండుగ అయిన బతుకమ్మ-దసరా పండుగ సమయంలోనైనా బస్తీ దవాఖానాల్లో విధులు నిర్వహించేవారికి రాష్ట్ర ప్రభుత్వం జీతాలను చెల్లించకపోవడంతో, వారు పండుగకు నోచుకోలేని దుస్థితి నెలకుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రెగ్యూలర్ ఉద్యోగుల మాదిరిగానే,నిత్యం విధులు నిర్వహించి, అక్కడి స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేవారికిమాత్రం ఏమాత్రం,రెగ్యూలర్ ఉద్యోగులకు ఏవిధంగా జీతాలను చెల్లిస్తున్నారో, వీరికికూడ నెలవారిగా జీతాలను ప్రభుత్వం చెల్లించవల్సిన బాధ్యత ఉన్నప్పటికి, ఏమాత్రం వారి సేవలను గుర్తించకుండా, వారిచేత వెట్టి చాకిరి పనులు చేయించుకుని చేతులుదులు పుకుంటున్నారని,ఇదేం ప్రభుత్వ విధానమని స్థానికులుసైతం విమర్శిస్తున్నారు. ప్రజా పాలనలో నిత్యం ప్రజలమధ్యే ఉంటూ ప్రజలకు పలు రకాల వైద్య సేవలను అందిస్తున్న వారికి క్రమం తప్పకుండా నెల వారిగా జీతాలు చెల్లించకుండా,వారికి మొండిచేయి చూపడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి వీరి కష్టానికితగ్గి సకాలంలో జీతాలు చెల్లించకుండా ఏందుకింత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందో రాష్ట్ర ప్రభుత్వానికి,వైద్య,ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాకారులకే తెలియాలి. తాము చేపట్టిన విధులకే నెలసరి జీతాలు అందజేసి తమను ఆర్థికంగా ఆదుకోండి మహా ప్రభువుల్లారా! అంటూ బస్తీ దవాఖానాల్లో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లు,స్టాఫ్ నర్సులు,సపోర్టింగ్ స్టాఫ్‌లు అటు.... వైద్య శాఖ కమీషనర్.... ఫైనాన్స్ .... ఇటు జిల్లా వైద్య కార్యాలయంతోపాటు ప్రజా భవన్‌చుట్టూ ప్రదక్షిణలు చేసిన వారి ఆర్థిక కష్టాలుమాత్రం ఏమాత్రం తీరకపోవడంతో, ఈసారి దసరా పండుగకుసైతం దూరంగా ఉండవల్సిన దుస్థితి నెలకోవడంతో వారు తీవ్ర నిరాశకు గురిఅవుతున్నారు. వీరి జీతాల పెంపు విషయాన్ని పక్కన పెడితే, నెలవారి జీతాలనుకూడా సక్రమంగా చెల్లించకుండా, ఓ జిల్లాలో పనిచేస్తున్న వారికి రెండు నెలలు,మరో జిల్లాల్లో మూడు నుంచి నాలుగు నెలలపాటు నెలసరి జీతాలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడంతో, బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది దిక్కుతోచని పరిస్థితిలో అనగా అక్షరాల "ఆడకత్తెరలో -పోకచెక్కవలే" నలిగిపోతున్నారు. ఇదిలా ఉండగా బస్తీ దవాఖానా ఉద్యోగులకు సెర్ప్ బడ్జెట్ ఖాతానుంచి ట్రేజరిద్వారా చెల్లింపులు జరుగుతుండగా, బస్తీ దవాఖానా ఉద్యోగులకుకూడా సరిపోను బడ్జెట్ ఉన్నప్పటికి, రాష్ట్ర కార్యాలయంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఉన్నందున వారి ప్రభావంతో ఇటీవలనే ఏప్రిల్ నెలనుంచి ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులకు సెర్ప్ బడ్జెట్ అక్కౌంట్‌నుంచి ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులకు రెగ్యూలర్‌గా నెలసరి వేతనాలు చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే అదే బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకుమాత్రం మొండిచేయి చూపడం,తామేమి పాపం చేశామని,తమపట్ల ఏందుకంత పక్షపాతం చూపుతున్నారని బస్తీ దవాఖానాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. సెర్ప్ ఒకే అక్కౌంట్‌ద్వారా చెల్లింపులు జరిగినప్పుడు ఎన్.హెచ్.ఎం. ఉద్యోగుల మాదిరిగానే బస్తీ దవాఖానా ఉద్యోగులకు కూడ అన్ని నెలల వేతనాలను ఏందుకు చెల్లింపులు జరుగడంలేదో, పరిశీలించవల్సిన అవసరం ఎంతో ఉందని, వాస్తవానికి ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయిన ఏజెన్సీలు మూడు నెలలవరకు వేతనాలను చెల్లించాలనే నిబంధన ఉన్నప్పటికి, ఏజెన్సీ వైఫల్యం చెందితే,నేరుగా ఉన్నతాకారులే అవుట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించవచ్చనే నిబంధనలను పక్కకు పెట్టి,సపోర్టింగ్ స్టాఫ్‌కుమాత్రం మూడు,నాలుగు,ఐదు నెలలకు సంబంధించిన నెలసరి జీతాలను చెల్లించకుండా చేతులుదులుపుకోవడం ఏంతవరకు సమంజసమని, దసరా వంటి ముఖ్యమైన పండుగ ఉందనే ధ్యాసకూడ ఉన్నతాధికారులకే లేకుండా పోయిందని ప్రజలే బాహాటంగా విమర్శిస్తున్నారు. ఓవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మాత్రం ప్రభుత్వ ఉద్యోగులందరికి మొదటి తేదినే జీతాలను వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, బస్తీ దవాఖానాల్లో నిత్యం ప్రజల చెంతలోనే ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న వారికిమాత్రం నెలలపాటు నెలసరి జీతాలను చెల్లించకుండా మొండిచెయ్యి చూపడం ఏంతవరకు సమంజసమనే విమర్శలు ప్రజలనుంచి వినవస్తున్నాయి.

ఏది ఏమైన రాష్ట్ర ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజల చెంతలోనే ఉంటూ వివిధ రకాల మెరుగైన వైద్య సేవలు అందించి, స్థానిక ప్రజల ఆదరణను చూరగొంటున్న బస్తీ దవాఖానలో పనిచేస్తున్న వారికిమాత్రం రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వారికి నెలసరి జీతాలు చెల్లించకపోవడంతో, వారు అప్పులుచేసి, తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మానవతాధృక్పథంతో స్పందించి, బస్తీ దవాఖానాల్లో నిత్యం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి, ఆదుకోవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద ఏంతైనా ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రివర్యులు,వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు,ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందించి, వారి కష్టాల కన్నీళ్ళను ఏమేరకు స్పందించి తూడ్చుతారో ఏదురుచూడాలి......

# శంకరమఠంలో ఉత్సవ శోభ



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహొూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.మంగళ వారం శారదాంబ ఆది పరాశక్తి దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.సాయంత్రం మాండలిన్ కచేరీ మధురంగా కొనసాగింది.అంతకు ముందు బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై భక్తజనరంజకంగా ప్రవచించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు

# పదేండ్ల పాలనలో కెసిఆర్ బాకీ



# కార్డు

బోరబండ ఎన్ ఆర్ ఆర్ పురం సైట్ - 1 లో గల షాహిద్ తుర్రేభాజ్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో దసర పండుగా రొజున పెద్ద ఎత్తున నిర్వహించబోయే రావణ దహన కార్యక్రమానికి సంబధించిన ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో సమావేశాన్ని నిర్వహించిన బోరబండ కార్పొరేటర్ %డ% మాజీ డిప్యూటీ మేయర్, మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గనులు మరియు కార్మిక ఉపాధి కల్పన శాఖ, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక వెంకట స్వామీ హాజరై అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. అనంతరం బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు గారు, శ్రీమతి బండ్రు శోభారాణి గారు గౌరవ చైర్పర్సన్ మహిళా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, మాల్ రెడ్డి రామ్

# ఆయుధ పూజ అనేది నవరాత్రి ఉత్సవాలలో భాగం

## ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆయుధ పూజ అనేది నవరాత్రి ఉత్సవాలలో భాగం అని, మహాభారతంలోని పాండవులు వనవాసంలో తమ ఆయుధాలను ఒక చెట్టులో దాచిపెట్టి, దసరా రోజున వాటిని తిరిగి పొంది, యుద్ధానికి వెళ్లే ముందు పూజించిన కథతో కూడా దీనికి సంబంధం ఉందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జంట సర్కిళ్లైన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ కార్యాలయాలలో దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటండి ..భూమాతను రక్షించండి : ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రస్తుత జీవనాన్ని మెరుగుపరచడంలోను, భవిష్యత్తు తరాన్ని సంరంక్షించడంలోనూ చెట్లతో పెరిగే వన సంపద కీలక పాత్ర పోషిస్తుందని, చెట్లు గాలి, నీడ, ఆహారం, ఔషధాలను అందించడంతో పాటుగా నేల సంరక్షణకు, నీటి నిల్వకు సహాయపడతాయని ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు అన్నారు. కేంద్ర రోడ్ రవాణా హై వేస్ ప్రతిపాదించిన "ఏక్ పేడ్ మా కే నామ్" అంటే, తల్లి పేరు మీద ఒక చెట్టు నాటండి నినాదంతో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్న డైరెక్టర్ స్థాయి నుండి కింది స్థాయి వరకు పనిచేసే ప్రతి సిబ్బంది మంగళవారం 30-9-2025న కాలేజ్ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెట్లు కాలుష్యాన్ని తగ్గించడంలోను, జీవవైవిధ్యాన్ని కాపాడడంలోను, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని కల్పించడంలో తోడ్పడతాయని, ఒక చెట్టును కూల్చితే వంద చెట్లు నాటే విధంగా ప్రతి మనిషిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు రామేశ్వర రావు. కేంద్ర రవాణా హై వేస్ దేశం మొత్తం మీద గుర్తించిన పన్నెండు ప్రముఖ సంస్థల్లో హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఒకటని, ఈ పన్నెండు సంస్థల్లో మొదటి రోజున కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవడం, రెండవ రోజున కార్యాలయ ప్రాంగణాల్లో పెద్ద ఎత్తున మొక్కలను నాటడం చేయగా, నిన్న ఈరోజు జరిగిన ఈ రెండు కార్యక్రమాల్లో ఎస్కి సిబ్బంది మొత్తం పాల్గొన్నారన్నారు. స్వచ్ఛ భారత్ కోసం ఈ కార్యక్రమాలు అవసరమని, ఇందుకోసం ఎస్కీ లో ఇకముందు ప్రతీ నెలలో ఒకరోజు తప్పనిసరిగా కేటాయిస్తామన్నారు

పవర్ అండ్ ఎనర్జీ హెడ్ ఉబ్బ విద్యాసాగర్ మాట్లాడుతూ... విశ్వంలోని ఏ గ్రహంలో కూడా లేని చెట్లు కేవలం భూమి పైనే ఉన్నాయని, అద్భుతమైన వన సంపదతో పాటుగా అందమైన చెట్లు కూడా ఉంటే సమస్త జీవజాలం హాయిగా ఉంటుందని, చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, ఉష్ణోగ్రతలను నియంత్రించి, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుతాయన్నారు.

సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ హెడ్ డాక్టర్ ఆర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో కేంద్ర రవాణా హై వేస్ శాఖలోపనిచేస్తున్న సిబ్బందికి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో శిక్షణ ఇస్తున్నట్లు, 2025-26 సంవత్సరానికి సుమారు 30 శిక్షణా కార్యక్రమాలను ఎస్కి ఇస్తున్నట్లు తెలిపారు.

సమావేశం ప్రారంభంలో స్వచ్ఛ భారత్ కోసం మహాత్మా గాంధీ కలలుగన్న సందేశాన్ని కాలేజ్ సిబ్బందిచే కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్




రావు ప్రతిజ్ఞ చేయించారు. వారానికి రెండు గంటల చొప్పున ఏడాది కాలంలో వంద గంటలు స్వచ్ఛత కోసం పనిచేస్తానని, నేను, నా కుటుంబం, నా ప్రాంతం, నా గ్రామం, నేను పనిచేస్తున్న ప్రదేశంలో స్వచ్ఛతను పాటిస్తానని, నేను చేస్తున్న ప్రతిజ్ఞ మరొక వంద మందితో చేయిస్తానని డాక్టర్ రామేశ్వర్ రావు కాలేజ్ సిబ్బందిచే ప్రమాణం చేయించారు

ఈ సమావేశంలో ఎన్విరాన్మెంట్ హెడ్ అనిత అగర్వాల్, మైనింగ్ డివిజన్ హెడ్ కె.జె. అమర్ నాథ్, సయ్యద్ అ్గర్, ఐటీ హెడ్, డి పి సి హెడ్ డాక్టర్ సాగర్, క్వాలిటీ ప్రొడక్షన్ హెడ్ రామ కిషోర్, ఎం.అండ్ టి హెడ్ డాక్టర్ జ్యోతి, ప్రాజెక్ట్ హెడ్ డి. శ్రీధర్ బాబు, ఎస్ పి జి ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అశోక్ ఎఫ్.డి. పి సెల్ హెడ్ సాయి కిషోర్ తో పాటుగా అన్ని డివిజన్లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం సివిల్ సెక్షన్ తిలక్ సునీత పర్యవేక్షించారు.

# అక్షయ విద్యా ఫౌండేషన్ పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తుంది : రామచంద్ర రావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద విద్యార్థుల చదువులకు అక్షయ విద్యా ఫౌండేషన్ బాసటగా నిలిచి భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఎల్లమ్మ బండ పరిధిలో అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరిట్స్ స్కూల్ స్కాలర్షిప్ లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షయ విద్యా ఫౌండేషన్ పేద విద్యార్థుల కలలు, ఆకాంక్షల్ని నెరవేర్చాలన్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. ఉన్నత చదువుల చదువుకోవాలన్న నిరుపేద విద్యార్థుల ఆకాంక్షలను నెరవేరుస్తుందని కొనియాడారు. అనంతరం అక్షయ విద్యా ఫౌండేషన్ సభ్యులను అయిన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్ రెడ్డి, కాంతారావు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా నాయకులు డా. ఎం ఆర్ ఎస్ రాజు, రచ్చ చక్రధర్, డివిజన్ అధ్యక్షులు సాయి నేత, మైలారం అశోక్, నరేష్ గౌడ్ జ్ఞానేశ్వర్, వీరాచారి, మంజునాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన ఎచ్ఎంటి ఎచ్‌బిఎస్ డైరెక్టర్స్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఎచ్ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్స్ గా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్స్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద కలిశారు. అనంతరం ఎచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కారించి, పుష్పగుచం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ బి ఎస్ జనరల్ సెక్రెటరీ పండరి, వైస్ ప్రెసిడెంట్ టి వి సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న, హెచ్ఎంటి యూనియన్ లీడర్స్ అసోసియేషన్ జిఎస్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కేశవ్, లక్ష్మణ్ జి, శ్రీహరి, శ్రీనివాస్ నాయక్, నరసింహ చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## -భక్తి శ్రద్ధలతో మృత్యుజయ హోమం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిధిలోని సఫిల్ గూడ మినీట్యాంక్ బండ్ సమీపంలోని శ్రీ శ్రీ విజయ దుర్గ కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం నవరాత్రి విజయ దుర్గాదేవి అమ్మవారు ఎరుపు రంగు చీరతో అలంక రించారు. ఆలయంలో దుర్గాదేవి సహిత రుద్ర మృత్యుజయ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షు డు గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షుడు జీడిబాల చందర్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీ దొమ్మాటి సంతోష్ కుమార్, ధర్మారెడ్డి, వెంకటేష్, నర సింహ, శ్రీనివాస్ పంతులు, చిరంజీవి, కేశవు లు, సూర్యతేజ, సిద్ధార్థ్, సుశీల, పద్మ, లత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి దయతో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారి భక్తులకు, మల్కాజిగిరి నియోజ కవర్గం ప్రజలకు దసరా, దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున రోగుల సహాయకులకు అన్నదానం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా ట్రస్ట్ చైర్మన్,టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ పాల్గొని,రోగుల సహాయకులకు ,బంధువులకు స్వయంగా అన్నంను వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన అసదుద్దీన్,అన్వరున్నీసా స్మారకార్థం ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇలాంటి సామాజీక సేవ కార్యక్రమాలు నిర్వహించడంవల్ల తనకు ఎంతో ఆనందం,సంతృప్తిని ఇస్తుందని,ఈ సేవాను భవిష్యత్తులోకూడా ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు కురాడి శ్రీనివాస్,కె.ఆర్.రాజ్‌కుమార్,ఎం.ఏ. ముజీబ్, వైదిక్, బి. శివకుమార్,చంద్రశేఖర్,శివ , మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా,సోఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాంటీన్ల ప్రారంభం

## ప్రారంభించిన బాబా ఫసియుద్దిన్



అల్లాపూర్, మేజర్ న్యూస్ :బొరబండ లోని సెట్ -3 లో జి హెచ్ ఎం సి మరియు హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ని (రూ.ఎఎ 5 /-) ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మహమ్మద్ బాబా ఫసియుద్దిన్, కార్పొరేటర్ బోరబండ మరియు డిప్యూటీ మేయర్, జిహెచ్ఎంసి మహమ్మద్ ముస్తఫా కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్, రవి నాయుడు, సుభాని, చేట్టి దేవేందర్, ఖదీర్, మోసీన్, అనంద్, యదన్న, గోగుల్ల వెంకటేష్, సురేందర్ శివప్రసాద్, భరత్, యూసఫ్, మున్న, యూసూఫ్గుడ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి, ఏ ఏం హెచ్ ఓ శ్రీనివాస్ రావు, డి ఈ ఈ భాను, ఏ ఈ ఈ వెంకట్ స్వామి, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఆయుధ పూజ..



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః విజయదశమి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ వాహనాలకు కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, నాయకులు యాలల నరేష్, కిరణ్‌కుమార్, ముత్యాలు, రవికాంత్‌రెడ్డి, సిద్దప్ప, బీరప్ప, డి.ఈ. శివసాయి, డి.ఈ. సంజయ్, మేనేజర్ శ్రీధర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ వాహనంపై కొలువుదీరిన శ్రీలక్ష్మివెంకటేశ్వరుడు

–గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)ః చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి పంచామృతాభిషేకం, పుణ్యవచన, రాత్రి మంగళహారతులు, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి గజ వాహనంపై భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మర్మోగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వామనాచార్యులు, కన్న, శ్రీపాద్, వాసుదేవచార్యులు, అనంత్, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన బిజెపి మండల ఉపాధ్యక్షుడి కుమారుడు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటంగౌడ్, నాగమణి దంపతుల చిన్నకుమారుడు పృధ్వీరాజ్ ఎంబిబిఎస్‌లో సీటు సాధించాడు. మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతర గతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసిన పృధ్వీరాజ్ చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదల, విద్యపట్ల మక్కువతో ముందుకు సాగి హైద్రాబాద్ కొత్తపేట్‌లోని నారాయణ కళాశాలలో పూర్తిచేసి నీట్ 2025లో ఉత్తమ ప్రతిభకబర్చి మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళశాలలో సీటు సాధించాడు. ఈమేరకు పృధ్వీరాజ్ కు మెడికల్ సీటు దక్కడం పట్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తూ బిజెపి మండల ఉపాధ్యక్షులు కాటంగౌడ్ దంపతులను, పృధ్వీరాజ్ ను అభినందించారు.





మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై మహిళలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. తన ఇంటి నుంచి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను తన తలపై పెట్టుకుని తీసుకుని వచ్చి మహిళలతో కలిసి సద్దుల బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ లోనీ ఎల్ ఎన్ నగర్ కాలనీలో శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం అమ్మవారు, బాల ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ వారి కుమార్తె మాగంటి అక్షర. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



శ్రీరామ భక్త సమాజసం సల్మాన్ శ్రీను అనిల్ శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ యాదవ్ ప్రమోద్ చిన్ని సచిన్ సాయి యాదవ్ సురేష్ నితీష్ మానీష్ ప్రవీణ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు జరిగాయి. బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.- ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మోదీ నాయకత్వంలో ప్రపంచ నలు దిశలా పెరిగిన భారతదేశ కీర్తి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 'మేరా దేశ్ పహేలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ' పేరుతో మంగళవారం రాత్రి నగరం లోని హైటెక్స్ లో జరిగిన కార్యక్రమంలో వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి హజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలు దిశలా పెరిగాయన్నారు. ఎక్కడికి వెళ్ళినా భారతీయులంటే మరింత గౌరవం పెరిగిందంటే ఈ ఘనత నరేంద్ర మోదీ కే చెందుతుందన్నారు. ఏ హమారా భారత్..ఏ నయా భారత్ అని ఆమె అభివర్ణించారు. ఇతర దేశాల నుంచి ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం కన్నా, ప్రతి రంగంలో మేకిన్ ఇండియా ద్వారా మన దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ప్రపంచం లో మూడో అగ్రరాజ్యంగా భారత్ రూపు దిద్దుకుని ముందడుగు వేయాలన్నదే ప్రధాని మోదీ ఆలోచన అని,ఆయన నాయకత్వంలో దేశ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.

## అక్టోబరు,15వ తేదిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం–కొండూరు గంగాధర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్టోబరు,15వ తేదిన హైదరాబాద్ రాజధాని నగరంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు,దీనికి సంబంధించి ప్రత్యేకంగా తగిన సర్క్యూలర్‌ను విడుదల చేయడం జరిగిందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ.డి. సౌకర్యం కలిగి ఉన్న కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా జారీచేసిన ఓ ప్రకటనలో కోరారు. రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సమావేశంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులకు,హైదరాబాద్ నగర శాఖ అధ్యక్ష,కార్యదర్శులకు,ప్రాజెక్టు సంఘాల అధ్యక్ష,కార్యదర్శులకు,కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులకు తగిన సర్క్యూలర్‌ను జారీ చేయడం జరిగిందన్నారు. సమావేశ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఈ ఏడాది మార్చి,31వ తేదిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ పదవి విరమణ చేయడంవల్ల,ఆపోస్టు ఖాళీగా ఉందని,రాష్ట్ర ఉపాధ్యక్షులు అయిన థామస్‌కూడ పదవి విరమణ చేయడంతో ఆ పదవికూడ ఖాళీ అయిందని,ఖాళీ అయిన పదవులను కొత్తగా ఏన్నుకోవడంకోసమే,అందరి సమక్షంలో రాష్ట్ర రాజధాని నగరంలోనే రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు,ప్రత్యేకంగా ఈ సర్క్యూలర్‌ను జారీ చేయడం జరిగిందని,త్వరలో ఈ సమావేశంలో నిర్వహించే స్థలంకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో తెలియజేస్తానన్నారు. మానవతాధృక్పథంతో అందరుకల్సి కట్టుగా స్పందించి, దయచేసి అక్టోబరు,15వ తేదిన బుధవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశానికి అందరు తప్పకుండా హాజరు కావాలని,అందరికి ఇక్కడే మధ్యాహ్న భోజనంనుకూడ ఏర్పాటు చేస్తున్నట్లు కొండూరు గంగాధర్ కోరారు.

## హై లైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ - దీపావళి వెడ్డింగ్ స్పెషల్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ–నోవోటెల్‌లో అక్టోబర్ 10, 11, 12 తేదీలలో హై లైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ జరగనుంది. దీపావళి %d% పెళ్లి పండుగల సందర్భానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌లో అద్భుతమైన వెడ్డింగ్, ఫెస్టివ్ కలెక్షన్లు ప్రదర్శించబడతాయనీ నిర్వాహకులు తెలిపారు . మంగళవారం బంజారాహిల్స్ లోని మార్ఫ్ మీడియా సెంటర్ లో ఏర్పాటు చేసిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నటిమణులు చందినీ భగవానీ, ప్రియాంకా చౌదరి తో పాటు పలువురు సెలబ్రిటీలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఫ్యాషన్ లవర్స్ హాజరై ఈవెంట్‌లో హై లైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ - దీపావళి బ్రైడల్ ఎడిట్ తేదీలను అధికారికంగా ప్రకటించారు.ఈ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా పేరుగాంచిన డిజైనర్ల ప్రత్యేక కలెక్షన్లు ఒకే వేదికపై అందుబాటులో ఉండనున్నాయనీ పేర్కొన్నారు.

## యూసఫ్ గూడలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన అంజన్ కుమార్ యాదవ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యం లో జూబ్లీహిల్స్ లో వివిధ డివిజన్ల లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. యూసుఫ్ గుడ డివిజన్ లో గణపతి కాంప్లెక్స్, యూసఫ్ గూడ బస్తీ, శ్రీకృష్ణ నగర్ లేబర్ అడ్డా వద్ద, లక్ష్మి నర్సింహ నగర్ లో నిర్వహించి వైద్య శిబిరాల్లో ఉచిత కళ్ల తనికీలు తోడ్పాటును వివిధ పరీక్షలు నిర్వహించారు. ప్రతి శిబిరం వద్దకు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వెళ్లి పరిశీలించారు. కార్యక్రమం లో కల్లెం శ్రీనివాస్ రెడ్డి, ఈఎల్ రామయ్య, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

